ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

ఏలూరు

జిల్లా వార్తలు

5

గురువారం 8 ఆగస్టు 2024

ఏలూరు ఉష్ణోగ్రతలు

గరిష్ఠం : 27.0

కనిష్ఠం : 25.0

స్వల్పంగా పెరిగిన గోదావరి

పోలవరం, ఆగస్టు 7: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం బుధవారం స్వల్పంగా పెరిగింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి 6,00,331 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేశారు. స్పిల్వే ఎగువన 30.670 మీటర్లు, స్పిల్వే దిగువన 21.770 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఎల్‌ఎన్‌డీపేట కొవ్వాడ రిజర్వాయర్ వరద జలాలతో నిండుకుండలా మారింది. రిజర్వాయర్‌లో నీటిమట్టం 89.65 మీటర్లు నమోదైందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెండు గేట్ల ద్వారా 330 క్యూసెక్కుల జలాలు దిగువకు విడుదల చేసినట్లు సిబ్బంది సత్యనారాయణ తెలిపారు. విడుదలైన కొవ్వాడ రిజర్వాయర్ జలాలు కొండవాగుల జలాలు పట్టిసీమ అవుట్‌ఫాల్ స్లూయిజ్ గేట్ల నుంచి గోదావరిలోకి ప్రవహిస్తున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.20 అడుగులకు చేరుకుంది.



కేఆర్ పురంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కిశోర్, ఎమ్మెల్యే బాలరాజు

రేపు సీఎం పర్యటన రద్దు

బుట్టాయగూడెం, ఆగస్టు 7: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9న కేఆర్.పురం ఐటీడీఏ వద్ద అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనాల్సి ఉంది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పర్యటన రద్దయినట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. సీఎం పర్యటన సమాచారంతో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జేసీ పి.ధాత్రిరెడ్డి, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ కలసి బుధవారం కేఆర్.పురం చేరుకున్నారు. అధికారులు ఉన్నంతసేపు కుండపోత వర్షం కురుస్తూనే ఉంది. సభా ప్రాంగణం, హెలిప్యాడ్‌కు అనువైన స్థలం అధికారులు పరిశీలించారు. మరోవైపు రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. చివరికి సీఎం పర్యటన రద్దు అయినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. విలేకరుల సమావేశంలో కలెక్టర్ కూడా ధ్రువీకరించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన హక్కులపై అవగాహన కలిగించేందుకు ఏటా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపి లేకుండా భారీగానే వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులు పొంగాయి. ఈ వర్షాల కారణంగా జిల్లాలోని ఎర్రకాలువ, తమ్మిలేరు, జల్లేరుకు వరద కొనసాగుతోంది. వాగులు పొంగుతున్నాయి. ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు ఎగువన కురిసిన వర్షాలతో గోదావరి నీటి మట్టం పెరుగుతోంది.

కుండపోత

ఏజెన్సీలో పొంగిన కొండ వాగులు.. నిలిచిన రాకపోకలు

- రహదారిపై వరద నీరు
- నిలిచిపోయిన రాకపోకలు
- వేలేరుపాడు పెద్దవాగు ఉధృతి
- వరద నీటిలో ఎద్దు వంతెన
- కుక్కునూరు రహదారులు బంద్
- తమ్మిలేరు, జల్లేరు, ఎర్రకాల్వ జలాశయాల్లోకి భారీ వరద
- దిగువకు నీరు విడుదల
- గుబ్బల మంగమ్మ ఆలయంపై వాగుల వరద నీరు
- అధికారులు అప్రమత్తం



జీలుగుమిల్లి - అశ్వారావుపేట రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు



కేఆర్ పురం తూర్పు కాలువ

కుక్కునూరు/వేలేరుపాడు/పోలవరం/బుట్టాయగూడెం/చింతలపూడి/జీలుగుమిల్లి/జంగారెడ్డిగూడెం/ద్వారకాతిరుమల, ఆగస్టు 7: జిల్లాలో పలు ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి భారీ కురిసింది. ఏజెన్సీ ప్రాంతంలో కుండపోతగా పడిన వర్షంతో వాగులు పొంగుతున్నాయి. పలు రిజర్వాయర్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

వేలేరుపాడు మండలంలో పెదవాగు మరోసారి పోటెత్తి రహదారుల పైనుంచి ప్రవహించింది. గత నెలలో ప్రాజెక్టు కట్ట తెగిపోవడంతో అప్పటి నుంచి 3 గేట్లు ఎత్తి ఉంచారు. ప్రాజెక్టులో వరద నీరు మొత్తం దిగువన పెదవాగులో చేరడంతో మరోసారి ఉగ్రరూపం దాల్చింది. వేలేరుపాడు, అశ్వారావుపేట ప్రధాన రహదారి, వసంతవాడ, రుద్రమ్మకోట మధ్య గల ఆర్‌అండ్‌బీ రహదారిపై నుంచి ఉధృతంగా ప్రవహించింది. గత నెలలో రహదారి మొత్తం కొట్టుకుపోవడంతో మరమ్మతు పనులు చేపట్టారు. మరోసారి పెదవాగు పోటెత్తడంతో పనులు నిలిచిపోవడమే కాకుండా మరింత లోతుగా గండ్లు ఏర్పడ్డాయి. మేళ్లవాగు, ఎద్దువాగు, ఎడవల్లి వాగులు కూడా ఉధృతంగా ప్రవహించాయి. గోదావరి వరద పూర్తిగా తగ్గకపోవడంతో మిగిలి ఉన్న ఎద్దువంతెన నీటిలోనే మునిగి ఉంది.

కుక్కునూరు మండలంలో భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. గుండేటివాగు, పాలవాగు, వెంకటాపురం వాగులతో పాటు చిన్న చిన్న వాగులు సైతం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల వర్షపునీరు రహదారులపై ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పెదరావిగూడెం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఇళ్లకు రహదారిపై రాళ్ళవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ప్రవాహానికి రెండు విద్యుత్ స్తంభాలు రహదారికి అడ్డంగా పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కివ్వాక, మారెడుబాక గ్రామాల మధ్య కాల్వ రహదారి పైనుంచి ప్రవహిస్తోంది. వెంకటాపురం, తెలంగాణలోని తిమ్మంపేట వెళ్ళే రహదారి మూడుచోట్ల రహదారిపై నుంచి వర్షపునీరు ప్రవహించింది.

బుట్టాయగూడెం ఏజెన్సీలో కొండవాగులు ప్రమాదకర స్థాయిలో పొంగి ప్రవహించాయి. కేఆర్‌పురం వెళ్లిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తిరిగి ఇంటికి వెళుతుండగా తూర్పు కాలువ పొంగడంతో అక్కడే ఆగిపోయారు. ఉధృతంగా ఉన్న కాలువను దాటే ప్రయత్నం చేసినవారిని ఎమ్మెల్యే వారించారు. ప్రమాదాల బారిన పడతారని హెచ్చరించారు. గుబ్బల మంగమ్మ ఆలయం వద్ద ఎర్ర ఎక్కుడు కొండవాగు ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. అమ్మవారి శిరస్సు పైనుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించింది.

జిల్లాలో 18.9 మి.మీ. వర్షపాతం

ఏలూరు సిటీ: జిల్లాలో గడచిన 24 గంటల్లో 18.9 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా వేలేరుపాడు మండలంలో 73.2 మి.మీ నమోదైంది. కలిదిండిలో 45.6, కైకలూరు 40.8, ముదినేపల్లి 38.2, పెదవేగి 34.2, మండవల్లి 33.2, చింతలపూడి 27, కుక్కునూరు 27, జంగారెడ్డిగూడెం 25.6, టి నరసాపురం 18.2, నిడమర్రు 17.4, కామవరపుకోట 14.2, జీలుగుమిల్లి 13.4, ముసునూరు 12, భీమడోలు 11.2, నూజివీడు 10.6, పెదపాడు 10.6, ఆగిరిపల్లి 9.8, లింగపాలెం 8.8, పోలవరం 8.2, బుట్టాయిగూడెం 7.4, ఏలూరు అర్బన్ 7, ఏలూరు రూరల్ 6.8, చాట్రాయి 6.8, దెందులూరు 6.4, కొయ్యలగూడెం 5.2, ద్వారకాతిరుమల 5, ఉంగుటూరులో 4 మి.మీ. వర్షపాతం నమోదైంది.

గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయంలోకి 400 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ సురేష్ తెలిపారు. జీలుగుమిల్లి సమీప అశ్వారావుపేట వాగు, లంకాలపల్లి, వంకవారిగూడెం, ములగలంపల్లిలో ఎలకల కాలువలు వద్ద వరద నీరు పోటెత్తింది. వాగులు రోడ్లపై నుంచి ప్రవహించడంతో గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. జంగారెడ్డిగూడెం మండలం పట్టిన్నపాలెం వద్ద జల్లేరు వాగు పొంగి పొర్లింది. ఎర్రకాలువ జలాశయంలోకి వరద నీరు అధికంగా చేరింది. 8152 క్యూసెక్కుల వరద నీరు జలాశయంలోకి చేరుతుండగా దిగువ 2070 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పోలవరం, పట్టిసీమ, కొత్తపట్టిసీమ, గూటాల గ్రామాలలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ద్వారకాతిరుమల మండలంలో పలుప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. ద్వారకాతిరుమలలో పలు రోడ్లు కాలువలను తలపించాయి. చింతలపూడి పరిసర గ్రామాల్లో ఎడతెరిపిలేని వర్షం కురిసింది. పెద్దచెరువు, చిన్నచెరువు, లింగేశ్వరస్వామి చెరువు కొత్త బస్టాండు వద్ద చెరువు పొంగి పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. రాఘవాపురం ఎస్సీకాలనీ ఇళ్లు నీట మునిగాయి. దేవుడుమాన్యం కాలనీ, వడ్డెరగూడెం కాలనీల్లో ఇళ్లలో నీరు చేరింది. రాఘవాపురం, సత్తుపల్లి రోడ్డులో యండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద చెట్టువిరిగిపడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. తమ్మిలేరు జలాశయానికి ఎగువ నుంచి 3066 క్యూసెక్కుల వరద నీరు చేరింది. మూడుగేట్లు ద్వారా 2,996 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.



వసంతవాడ-రుద్రమ్మకోట రోడ్డుపై వరద



కుక్కునూరు మండలం పెదరావిగూడెం రహదారిపై వరద



చింతలపూడిలో నీట మునిగిన ఇల్లు



గుబ్బల మంగమ్మ ఆలయం వద్ద కొండవాగు



పట్టిన్నపాలెం వద్ద జల్లేరు వాగు ఉధృతి

నేడే బడిలో ఎన్నికలు

- 1845 పాఠశాల కమిటీలకు ఎంపిక
- జిల్లాలో 37 సమస్యాత్మక పాఠశాలల గుర్తింపు
- పోలీసు భద్రత

ఏలూరు అర్బన్, ఆగస్టు 7 : పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్‌ఎంసీ)లకు గురువారం ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లావిద్యాశాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. జిల్లాలోని 18మండలాల్లో మొత్తం 1845 పాఠశాలల ఎస్ఎంసీలకు ఎన్నికలు జరగాల్సిఉండగా, వీటిలో 37చోట్ల సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించారు. రాజకీయాలకు అతీతంగా ఎస్ఎంసీల ఎన్నికలు జరగాలని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ, గుర్తించిన సమస్యాత్మక పాఠశాలల్లో ఇప్పటికే గ్రూపులుగా రాజకీయపార్టీలు ఏర్పడినట్టు నిర్ధారణ అయింది. ఆ మేరకు సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంల వద్దకు రెండేసి గ్రూపులుగా స్థానికులు వచ్చి ఓటర్ల జాబితాలను అడగడంతో, ఎన్నికల రోజున సమస్యలు సృష్టించే అవకాశాలున్నట్టు ఒక అంచనాకు వచ్చారు. కొన్నిచోట్ల అధికార, ప్రతిపక్ష పార్టీలు గ్రూపులుగా ఏర్పడగా, మరికొన్నిచోట్ల కూటమిప్రభుత్వంలోని రెండు ప్రధానపార్టీల స్థానిక నాయకులు గ్రూపులు కట్టినట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇటువంటి సమస్యాత్మక పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా, రాజకీయాలకు అతీతంగా గురువారం నిర్వహించేందుకు వీలుగా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు సహకారాన్ని విద్యాశాఖ కోరింది. మరోవైపు కలెక్టర్, ఎస్పీ, డీఆర్వో, జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్ల సహకారాన్ని కూడా తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంసీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌ల ఎన్నికను సభ్యులు చేతులెత్తి అభీష్టాన్ని తెలియజేయడం ద్వారా నిర్వహించడానికి తొలి ప్రాధాన్యతనిస్తుండగా, సమస్యాత్మక పాఠశాలల్లోమాత్రం రెండు గ్రూపుల నుంచి రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికను నిర్వహించాల్సిందేనని ఒత్తిడి తెస్తున్నట్టు తెలిసింది. ఎన్నిక విధానంపై కన్వీనర్ (స్కూలు హెచ్‌ఎం)దే నిర్ణయాధికారమని విద్యాశాఖ గుర్తుచేస్తోంది. గురువారం ఉదయం ఎస్ఎంసీ సభ్యుల ఎన్నిక ఉంటుంది. సభ్యులుగా ఎన్నికైనవారు మధ్యాహ్నం 1.30గంటలకు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30గంటల్లోగా కొత్తగా ఎన్నికైన ఎస్ఎంసీ పరిచయం, ప్రమాణస్వీకార కార్యక్రమాలు, వెంటనే తొలి సమావేశం జరుగుతాయి. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎంపీడీవో, తహసీల్దార్, సమగ్రశిక్ష సెక్టోరల్ అధికారులు, హైస్కూల్ సీనియర్ హెచ్‌ఎంలను పర్యవేక్షకులుగా నియమించారు.

జాజులకుంట సచివాలయంపై వైసీపీ జెండా

- టీడీపీ ఫ్లెక్సీ చించివేత
- వైసీపీ నేతల బరితెగింపు

ద్వారకాతిరుమల, ఆగస్టు 7: మండలంలోని జాజులకుంటలో వైసీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. గ్రామ సచివాలయంపై వైసీపీ జెండాను ఎగురవేయడమే కాకుండా ప్రభుత్వం తరపున సచివాలయం వద్ద సీఎం, పీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చింపివేశారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. జాజులకుంట సచివాలయంపై బుధవారం ఉదయం అకస్మాత్తుగా వైసీపీ జెండా ప్రత్యక్షమవ్వడంతో పాటు అక్కడి ఫ్లెక్సీ చించివేసి ఉండడంతో స్థానికులు కొందరు గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీనిపై కార్యదర్శి స్పందించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ సతీష్ సచివాలయ సిబ్బంది, స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



జాజులకుంట సచివాలయంపై వైసీపీ జెండా, చిరిగిన ప్రభుత్వ ఫ్లెక్సీ

మళ్లీ పట్టాలెక్కిన.. సూక్ష్మసేద్యం



- వైసీపీ ప్రభుత్వ హయాంలో అటకెక్కిన పథకం
- కూటమి ప్రభుత్వం రాకతో బిందు, తుంపర్ల సేద్యానికి జవసత్వాలు
- కొనసాగుతున్న రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

ఏలూరు సిటీ, ఆగస్టు 7 : గత వైసీపీ ప్రభుత్వం బిందు, తుంపర్ల సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో ఆ పథకం అటకెక్కింది. ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చింది. కేవలం ఈ పథకం ఆ సమయంలో రిజిస్ట్రేషన్లకే పరిమితమైంది. 2021 నుంచి ఈ పథకం అమలుపై మార్గదర్శకాలు విడుదల కాకపోవడం గమనార్హం. మెట్ట ప్రాంతంలో ఉద్యాన పంటలకు, పామాయిల్ పంటకు ఈ బిందు, తుంపర్ల సేద్యం ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంతో దాదాపు ఐదేళ్లుగా ఎదురు చూస్తున్న మెట్ట ప్రాంత రైతులలో మళ్లీ ఆశలు చిగురించాయి. 2024-25 సంవత్సరానికి సూక్ష్మసేద్య పథకాన్ని అమలు చేస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇప్పటికే ప్రకటించారు.

జిల్లాలో పథకం లక్ష్యం 15 వేల హెక్టార్లు

జిల్లాలో సూక్ష్మ సేద్య పథకాన్ని 15వేల హెక్టార్లలో అమలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. జిల్లాకు 2024-25 సంవత్సరానికి ఈ పథకానికి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మసేద్య పథకం జిల్లాలో 2003-04 నుంచి 2023-24 వరకు అమలు విస్తీర్ణం 1,08,684 హెక్టార్లు కాగా 86,786 మంది రైతులు లబ్ధి పొందారు. ఈ సూక్ష్మ సేద్య పథకాన్ని అమలు చేయడానికి అందుబాటులో ఉన్న విస్తీర్ణం 78 వేల 261 హెక్టార్లుగా ఉంది.

రాయితీ వివరాలు

ఈ పథకానికి సంబంధించి సన్న, చిన్నకారు రైతులకు (ఐదు ఎకరాల లోపు) 90 శాతం రాయితీ, పెద్దరైతులకు (ఐదు ఎకరాలు నుంచి 12.5 ఎకరాల లోపు రైతులకు) 50 శాతం రాయితీ అందించాలని నిర్ణయించారు. ఇక స్ప్రింకర్లు ఏర్పాటుకు సంబంధించి సన్న చిన్నకారు రైతులకు 55 శాతం రాయితీ , పెద్దరైతులకు 45 శాతం రాయితీ కల్పించాలని నిర్ణయించారు. బిందు, తుపంర్ల సేద్యానికి ప్రభుత్వ రాయితీ పొందాలంటే రైతులు తమ ఆధార్‌కార్డు, భూమి యాజమాన్య పత్రం, జత చేసి సంబంధిత మండల ఉద్యాన శాఖాధికారి/ గ్రామ ఉద్యాన సహాయకుడు/ గ్రామ వ్యవసాయ సహాయకుడు / గ్రామ సెరీకల్చర్ సహాయ కుడు/ సూక్ష్మ నీటి పారుదల ప్రాంత అధికారులతో గాని లేక సంబంధింత గ్రామ రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే) లేదా జిల్లా మైక్రో ఇరిగేషన్ కార్యాలయం, ఏలూరు కార్యాలయంలో బయోమెట్రిక్ ద్వారా నమోదు ప్రక్రియ చేసుకోవచ్చు. అర్హులైన దరఖాస్తుదారులు తోట/ పొలం, వారు ఎంపిక చేసుకున్న సూక్ష్మ సేద్య కంపెనీ ప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సహాయకుల క్షేత్ర సందర్శన చేసి, సూక్ష్మ సేద్య డిజైన్ అంచనాలను తయారు చేసిన తర్వాత రైతు చెల్లించాల్సిన వాటా వివరాలు వారి సెల్‌ఫోన్‌కు సందేశం వస్తుంది. ఆ మొత్తాన్ని పీడీ, ఏపీఎంఐపీ వారికి చెల్లించాలి. తర్వాత పరిశీలించి అనంతరం కలెక్టర్ పరిపాలనా ఆమోదం ఇస్తారు. ఆపై రైతులకు వారి తోట/ పొలంలో సూక్ష్మ సేద్య పరికరాలను సరఫరా చేసి సంబంధిత కంపెనీ సాంకేతిక నిపుణులు ద్వారా బిగిస్తారు.

కంపెనీలకు బకాయిల విడుదల

బిందు సేద్య పరికరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కలిపి 1,167 కోట్ల రూపాయలకు గాను రూ.176 కోట్లు మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు ప్రభుత్వం విడుదల చేసినట్టు ఏపీఎంఐపీ పీడీ రవికుమార్ తెలిపారు.మిగిలిన బకాయిలను వచ్చే త్వరలో విడుదల చేస్తారని తెలిపారు. జిల్లాకు సంబంధించి సుమారు రూ.43 కోట్లు బకాయిలు ఉండగా తాజాగా ఇందులో కొంతమొత్తం విడుదలైనట్టు తెలుస్తోంది.

గంజాయి, డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ఉక్కుపాదం

కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు సిటీ, ఆగస్టు 7: జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమీవేశం కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. యువత భవిష్యత్‌ను నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని, గంజాయి, డ్రగ్స్ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హైవేలలో టోల్ ప్లాజాల వద్ద తనిఖీ ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్ పెడ్లర్స్‌ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరాపై 14500 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలు, చట్టపరమైన శిక్షలుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాలు, రవాణాపై నిఘా పెట్టామన్నారు. ఇప్పటివరకు 149 కేసులు నమోదు చేసి 540 మందిని అరెస్టు చేశామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించే విధంగా స్వాతంత్ర్య వేడుక

దేశభక్తిని పెంపొందించేవిధంగా స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ కె వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. మంత్రి జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సందేశమిస్తారన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా శకటాల ప్రదర్శన నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతీ ప్రభుత్వ కార్యాలయంపై జాతీయ జెండా ఎగిరేలా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో ర్యాలీలు నిర్వహించాలని సూచించారు.

నేరస్థులపై నిరంతరం నిఘా : ఎస్పీ కిశోర్

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : జిల్లాలో మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యం చేసిన నేరస్థుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ కేపీఎస్ కిశోర్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకూ మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడిన నేరస్తుల వివరాలను ఒక పుస్తకంలో నమోదు చేసి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఒకసారి నేరానికి పాల్పడి మరోసారి నేరానికి పాల్పడితే వారిపై టాడా కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇలాంటి నేరాల్లో కేసు నమోదైన వారిపై కూడా రౌడీషీట్లు తెరుస్తామని స్పష్టం చేశారు. అలాంటి కేసులను త్వరితగతిన కోర్టులలో విచారణ జరిగే నిమిత్తం ఫాస్ట్‌ట్రాక్ ద్వారా విచారణ జరిపేందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానంతో ఈ నేరస్తులపై నిఘా పెడతామని అన్నారు. జిల్లాలో మహిళలను, యువతులను, బాలికలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కేపీఎస్ కిశోర్ చెప్పారు.

అసంపూర్తిగా నాడు-నేడు భవనాలు

నిధులు లేక నిలిచిన పనులు



నిలిచిపోయిన నందమిల్లిపాడు ఎంపీపీ పాఠశాల భవనం పనులు

ఆకివీడురూరల్ ఆగస్టు 7 : నిధులు మంజూరు అవపోవడంతో పనులు ప్రారంభించి సంవత్సరం గడిచినా నిర్మాణాలు పూర్తి కాలేదు. భవనాలు విద్యార్థులకు అందుబాటులోకి రాలేదు. ఆకివీడు మండలంలోని అప్పారావుపేట, నందమిల్లిపాడు, తాళ్ళకోడు గ్రామాలలో రెండోవిడత నాడు-నేడులో అదనపు తరగతి గదులకు నిధులు మంజూరయ్యాయి. నందమిల్లిపాడు ఎంపీపీ పాఠశాలకు రూ. 41 లక్షలు మంజూరవగా రూ. 30 లక్షలతో నిర్మాణం చేశారు. రెండో అంతస్థులో గదికి గోడలు నిర్మించాలి.. వైరింగ్, టైల్స్, కుర్చీలు, బల్లలు ఏర్పాటు వంటి పనులు చేయాల్సి ఉంది. దీంతో విద్యార్థులకు సమీపంలోని అంగన్‌వాడీ భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు.తాళ్ళకోడులో రూ.24 లక్షలతో రెండు ఆదనపు తరగతి గదులు నిర్మాణం ప్రారంభించారు. టైల్స్, రంగులు వెయ్యడం, తలుపులు, ఏర్పాటు పెండింగ్‌లో ఉంది. అప్పారావుపేటలో రూ. 44 లక్షలతో రెండు తరగతి గదులు, కిచెన్, టాయిలెట్, ప్రహరీగోడ, నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. సుమారు రూ.7 లక్షలు విలువైన పనులు ఆగిపోయాయి. తలుపులు, కిటికీలు, వైరింగ్, టేబుల్స్, చైర్స్ వంటివి ఏర్పాటు చెయ్యాల్సి ఉంది. ఈ సమస్యను ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రయత్నిస్తున్నారు.



అంగన్‌వాడీ పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం



రోడ్డేశారు !

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తణుకు, ఆగస్టు 7 : తణుకు రైల్వే స్టేషన్ రోడ్డుకు మోక్షం లభించింది. ఐదేళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోక రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రోడ్డుపై గోతులు పడి వర్షం వస్తే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. 'ఆంధ్రజ్యోతి'లో బుధవారం దీనిపై ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ స్పందించారు. అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వెంటనే అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యను పరిష్కరించడంతో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు పట్టణ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం ఎడ్యుకేషన్, ఆగస్టు 7 : 2024-25 విద్యా సంవత్సరంలో జరుగుతున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ కుటుంబ సంవత్సరాదాయం రూ.3,50,000 లోపు ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులు. ఈ పరీక్ష ఈ ఏడాది డిసెంబర్ 8న జరగనుందన్నారు. పరీక్ష రుసుం ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50 చెల్లించాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబరు 6, పరీక్ష రుసుం చెల్లించేందుకు సెప్టెంబరు 9 చివరి తేదీ అని అన్నారు. పరీక్ష రుసుం ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఇచ్చిన ఎస్‌బీఐ కలెక్ట్ లింక్ ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో లేదా సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో తెలుసుకోవాలన్నారు.

నేడు సెట్‌వెల్‌లో జాబ్‌మేళా

ఏలూరుకార్పొరేషన్, ఆగస్టు 7 : జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం (నేషనల్ కెరీర్ సర్వీస్), ఏపీ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ (సెట్‌వెల్) ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సెట్‌వెల్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పనా అధికారి సి.మధుభూషణరావు ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్, భారత్ ఫైనాన్సియల్ ఇన్‌క్లూషన్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. హెటిరో డ్రగ్స్‌లో జూనియర్ కెమిస్టలు, క్యూఏ/క్యూసి ట్రైనీలు, మెయింటినెన్స్ (పురుషులకు) పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. జూనియర్ కెమిస్ట్ పోస్టులకు బీఎస్సీ కెమిస్ట్రీ, క్యూఏ/క్యూసి ట్రైనీల పోస్టులకు (ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ అండ్ అనలిటికల్ ఇంటిగ్రేటెడ్) మెయింటినెన్స్ పోస్టులకు ఐటీఐ ఫిట్టర్ ఉత్తీర్ణులై, 18-26 సంవత్సరాలలోపు వయసు ఉండాలన్నారు. భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూషన్ లిమిటెడ్‌లో లోన్ ఆఫీసర్స్ పోస్టులకు ఇంటర్, డిగ్రీ, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.ఈ పోస్టుకు 18-28 సంవత్సరాలు వయసు ఉండాలన్నారు. వివరాలకు 88868 82032 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు నూతన బస్సులు ప్రారంభించనున్న మంత్రి

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : విజయవాడ జోన్ -2 ఆర్టీసీకి సంబంధించిన వివిధ జిల్లాలకు చెందిన కొత్త బస్సులను ఏలూరు ఆర్టీసీ డిపో గ్యారేజీలో గురువారం ఉదయం రాష్ట్ర రవాణాశాఖ, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపీనాథ్‌రెడ్డి, ఏలూరు జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి వరప్రసాద్ పాల్గొననున్నారు.

చంద్రన్న బీమా రూ.10 లక్షలకు పెంపు

కొత్తగా లాయర్లు, జర్నలిస్టులకు అర్హత

పథకాన్ని నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

ఏలూరుటూటౌన్, ఆగస్టు 7: చంద్రన్న బీమా పథకాన్ని రూ.10 లక్షలకు పెంచారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం 2016 అక్టోబర్ 2న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఉమ్మడి జిల్లాలో 17,77,362 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఒకే కుటుంబంలో 18 సంవత్సరాలు దాటిన వారు ఎంత మంది ఉంటే అంత మంది అర్హులు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక కుటుంబంలో ఒకరికే పరిమితం చేసింది. దీంతో అర్హులైన పేదలు ఎంతో మంది నష్టపోయారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016 నుంచి 2019 వరకు 18,601 మందికి క్లైముల ద్వారా 182 కోట్ల 72 లక్షల 42114 రూపాయలు చెల్లించింది. తదనంతరం వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఐదు సంవత్సరాల్లో 7,788 మందికి 99 కోట్ల 22 లక్షలు మాత్రమే చెల్లించారు. జగన్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల వరకు ఈ పథకాన్ని పట్టించుకోలేదు. చంద్రన్నబీమా తొలగించి వైఎస్సార్ బీమా పథకంగా మార్పు చేసింది. ఆ కాలంలో మరణించిన పేదలైన కార్మిక కుటుంబాలు నష్టపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రన్న బీమాగా పేరు మార్చారు. ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు చంద్రన్న బీమాను రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ప్రకటించారు. సహజ మరణం చెందితే రూ.5 లక్షలు చెల్లిస్తామని తెలిపారు. కొత్తగా ఈ పథకంలోకి న్యాయవాదులను, మీడియా సభ్యులను కూడా చేర్చుతున్నట్లు మంత్రి ప్రకటించారు.



ఈ పథకంలో 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు వయసు గలవారు సహజ మరణం చెందితే రూ.30 వేలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు,పూర్తిగా వైకల్యం కలిగితే రూ.5 లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.3,62,500 చెల్లించారు. 60-70 సంవత్సరాల వయసు లోపు వారు ప్రమాద వశాత్తు మరణించినా, పూర్తి అంగవైకల్యం పొందినా రూ.4,25,000, పాక్షిక అంగ వైకల్యానికి రూ.3,25,000 ఇచ్చేవారు. అంతేకాకుండా చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యుల్లో ఇద్దరికి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్, ఐటీఐ చదివే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.1200 చొప్పున స్కాలర్‌షిప్‌లు అందించేవారు.

విధి విధానాలు ఖరారు కాలేదు

విజయరాజు, ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ



చంద్రన్న బీమా పథకాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ మంత్రి సుభాష్ ప్రకటన చేశారు. కానీ ఇంకా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేయలేదు. త్వరలో ప్రభుత్వం ఈ పథకం విధివిధానాలు రూపొందిస్తుంది. అన్ని రంగాల కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు తమ పేర్లను సచివాలయాల్లో నమోదు చేసుకోవచ్చు. ఈ ఏడాది జూన్ 30వ తేదీలోపు క్లైముల పరిష్కారం కానివారికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. త్వరలో వారికి కూడా బీమా సొమ్ము అందుతుంది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉంది.

టీచర్ల 'పని సర్దుబాటు' కు సిద్ధం

మండలాల్లో 10, 11 తేదీల్లో ఆన్‌లైన్ కౌన్సెలింగ్, నియామక ఉత్తర్వులు

12 నుంచి నూతన బదిలీ స్థానాల్లో తాత్కాలిక విధులు

జూనియర్లకే స్థానభ్రంశం



ఏలూరు అర్బన్, ఆగస్టు 7 : టీచర్ల వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. బుధవారం పాఠశాలవిద్య ఉన్నతాధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు స్పష్టతనిచ్చారు. తాజా షెడ్యూలు ప్రకారం మండలాల్లో పాఠశాలల వారీగా మిగులు (సర్‌ప్లస్) టీచర్లు, కొరతవున్న పాఠశాలల జాబితాలను శుక్రవారం సంబంధిత ఎంఈవోలకు ఆన్‌లైన్ లింక్‌ద్వారా తెలియజేస్తారు. ఆ ప్రకారం కేడర్ సీని యార్టీ వివరాలను కూడా పంపిస్తారు. దీనికనుగుణంగా సర్‌ప్లస్ జాబి తాల్లో ఆయా సబ్జెక్టుల్లో జూనియర్లను గుర్తించడంతో పాటు, కొరతవున్న పాఠశాలలకు సర్దుబాటు చేయడానికి ఖాళీల వివరాలతో ఈ నెల 9న మధ్యాహ్నం ఎంఈవోల లాగిన్‌లకు డేటాను విడుదల చేస్తారు. ఆ మరు సటి రోజే సంబంధిత సర్‌ప్లస్ టీచర్లను మండల కేంద్రానికి ఎంఈవోలు పిలిపించి స్థానికంగా సబ్జెక్టుల వారీగా కొరత వున్న పాఠశాలల జాబితాను ప్రదర్శించి వాటిలో వేకెన్సీని ఎంచుకోవడానికి అభీష్టాన్ని తీసుకుంటారు. ఇలా ఎంచుకున్న వేకెన్సీని ఆన్‌లైన్ విధానంలోనే అక్కడికక్కడే నమోదు చేస్తారు. సంబంధిత వేకెన్సీలో తాత్కాలిక నియామకం కింద ఆన్‌లైన్ ఉత్తర్వులను 11వ తేదీలోగా జారీచేస్తారు. ఇలా నియామకపు ఉత్తర్వులు పొందిన టీచర్లంతా 12వ తేదీన నూతన బదిలీస్థానాల్లో విధులు చేపట్టాల్సి ఉంటుంది. ఇదంతా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రాతిపదికన జరుగు తుంది. వీరంతా ప్రస్తుత విద్యాసంవత్సరం ముగిసేవరకు అంటే వచ్చే ఏడాది ఏప్రిల్ 23 వరకు తాత్కాలిక స్థానాల్లోనే పనిచేయాల్సి ఉంటుంది. వర్క్ అడ్జస్ట్‌మెంట్ నుంచి అంధత్వం వున్న టీచర్లు (విజువల్లీ హ్యాండీ కాప్డ్), వచ్చే ఏడాది ఏప్రిల్ 31 నాటికి ఉద్యోగవిరమణ చేయనున్న ఉపాధ్యాయులను మినహాయించారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ పూర్తయిన అనంతరం మండలాల్లో ఇంకా మిగిలివున్న సర్‌ప్లస్ టీచర్లను డీవైఈవో పూల్‌కు చేర్చుతారు. సంబంధిత డివిజన్‌లో కొరత వున్న పాఠశాలలకు వారిని సర్దుబాటు చేసుకోవచ్చు. అక్కడకూడా మిగిలిపోతే డీఈవో పూల్‌కు చేర్చుతారు. మండలంలో టీచర్ల కొరతవున్న హైస్కూళ్ళకే వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో సర్దుబాటుకు తొలిప్రాధాన్యతనివ్వాలని నిర్దేశించారు. దీనికిగాను ఏ మండలంలోనైనా సబ్జెక్టు టీచర్లు దొరకకపోతే సర్‌ప్లస్‌గా వున్న ఎస్టీటీల పీజీ విద్యార్హతలను ప్రామాణికంగా తీసుకుని ఆయా సబ్జెక్టులకు ఉన్నత పాఠశాలల్లో నియమించేందుకు వెసులుబాటు కల్పించారు.

ఉమ్మడి జిల్లాలో వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఎలా జరిగే అవకాశం ఉందంటే.. ప్రతీ మండలంలో దాదాపు 30 నుంచి 40 మంది సర్‌ప్లస్ టీచర్లుండగా, అక్కడ గరిష్ఠంగా 16 నుంచి 18 మంది వరకే కొరత వున్నట్టు ప్రాథమికంగా తెలుస్తోంది. ఆ ప్రకారం చూస్తే సర్‌ప్లస్ టీచర్లంతా ఇంచు మించుగా ప్రస్తుతం పనిచేస్తున్న మండలాల్లోనే సర్దుబాటు అవుతారని అంచనా. మొత్తంమీద జీవో 117 ఉత్తర్వుల పేరు ప్రస్తావించకపోయినా వర్క్ అడ్జస్ట్‌మెంట్ అంతా ఆ ఉత్తర్వుల మార్గ దర్శకాలు, ఉపా ధ్యాయ, విద్యార్థుల సంఖ్య నిష్పత్తి ప్రకారమే జరుగుతోందని తెలుస్తోంది.

సైబర్ నేరగాళ్ల వలలో రైతు

సాగు పెట్టుబడి కోసం ఉంచుకున్న రూ.38,500 మాయం

కాళ్ళ, ఆగస్టు 7: ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నా ఎక్కడో ఒకచోట అమాయకులు చిక్కుకుంటున్నారు. ఇటువంటి సంఘటనే కాళ్ళ మండలంలో చోటు చేసుకుంది. డబ్బులు పోగొట్టుకున్న బాధితుడు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నాడు. వివరాల్లోకి వెళితే కాళ్ళ మండలం కోమటిగుంట గ్రామానికి చెందిన యలమంచిలి బాబ్జి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఉండి మండలం పెదపుల్లేరు గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్‌లో సేవింగ్ అకౌంట్ ఉంది. బాబ్జికి ఈనెల 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో తన మొబైల్ ఫోన్‌కి ఓటీపీ మేసేజ్‌లు వచ్చాయి. ఓపెన్ చేసి చూస్తుండగా తన బ్యాంక్ అకౌంట్ నుంచి వరుసుగా 7 సార్లు 5 వేలు, ఒకసారి 3,500 చొప్పున మొత్తం రూ.38,500 కట్ అయ్యాయి. బ్యాంక్ యాప్‌లో చూసుకోగా వినీష్ కుమార్ అనే వ్యక్తికి నగదు బదిలీ అయినట్లు గమనించిన వెంటనే 1930 నెంబర్‌కి ఫోన్ చేసి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం బ్యాంక్‌కు వెళ్ళి అకౌంట్ ఫ్రీజ్ చేయించాడు. ఈనెల రెండో తేదీన సైబర్ క్రైమ్ నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కంప్లైయింట్ చేయాలని సూచిస్తూ మేసేజ్ రావడంతో కాళ్ళ పోలీస్ స్టేషన్‌కి వచ్చినట్టు ఆయన తెలిపారు. అప్పటి నుంచి రోజూ పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతూనే ఉన్నానని తెలిపారు. వ్యవసాయానికి పెట్టుబడి కోసం తన ఖాతాలో దాచుకున్న డబ్బులు సైబర్ నేరగాళ్ళు దోచుకున్నారని వాపోయాడు.



పోలీసుస్టేషన్ వద్ద బాధిత రైతు





శ్రీవారి సేవలో తెలంగాణ ఈసీ పార్థసారథి

ద్వారకాతిరుమల, ఆగస్టు 7: ద్వారకాతిరుమల చిన్నతిరు మలేశుని ఆలయాన్ని తెలంగాణ ఎన్నికల కమిషనర్ పార్థసారథి బుధవారం సందర్శించారు. ఆలయానికి కుటుంబసమేతంగా విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అర్చకులు స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి వేదాశీర్వచనం అందించారు. డిప్యూటీ ఈవో బాబూరావు,ఏఈవో మెట్టపల్లి దుర్గారావులు ఆయనకు స్వామి, అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

మద్యం మత్తులో విద్యుత్ స్తంభం ఎక్కి..



భీమవరం క్రైం, ఆగస్టు 7 : భీమవరం ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ స్తంభం ఎక్కి ఒక వ్యక్తి బుధవారం హల్‌చల్ చేశాడు. పట్టణానికి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి మద్యం మత్తులో హల్‌చల్ చేశాడు. ఒంటిపై లుంగీతో విద్యుత్ స్తంభంపైకి ఎక్కి " తన వస్తువులు తనకు ఇవ్వాలని తన సెల్ ఫోన్, డబ్బులు ఎవరో తీసుకున్నారని అవి తెచ్చివ్వాలంటూ " కేకలు వేయడంతో పక్కనే ఉన్న పోలీసులు అక్కడకు చేరుకుని అతన్ని బుజ్జగించి కిందకు దింపారు. కౌన్సెలింగ్ ఇచ్చి పంపించివేశారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ద్వారకాతిరుమల, ఆగస్టు 7: మండలంలోని ఐఎస్ జగన్నాధపురం శివారు రామానుజపురంలో బుధవారం విద్యుదాఘాతంతో ఓ ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన పెంటయ్య పశువులు మేపుకుంటూ కుటుంబపోషణ జరుపుకుంటాడు. తన పశువులను గ్రామంలోని పొలాల్లోకి మేతకు తీసుకుళ్లాడు. ఆవు మేస్తూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న ప్రాంతానికి వెళ్లింది. ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందింది.



ప్రమాదానికి కారణమైన వాహనం.. మృతి చెందిన మహిళ

కారు..బీభత్సం

మహిళ మృతి.. నలుగురికి గాయాలు

ఐదు బైక్‌లు నుజ్జు నుజ్జు

నరసాపురం ఆగస్టు 7: పట్టణంలో బుధవారం ఒక కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు క్రాస్ చేసి బైక్‌ను ఢీకొట్టింది. అంతటితో ఆగలేదు.. మొగల్తూరు రోడ్‌లోని అంజనేస్వామి గుడి వద్ద నాలుగు బైక్‌ల మీద నుంచి దూసుకుపోయింది. ఈ సంఘటనలో మండలంలోని మంగళగుంటపాలెంకు చెందిన మేరీబాయి (50) మృతి చెందగా బైక్ నడుపుతున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఇతడిని ఆస్పత్రికి తరలించారు. నాలుగు బైక్‌లు నుజ్జు నుజ్జు అయ్యాయి. పెద్దిరెడ్డి ఏసు, అరుణ, సాయి మణికంట, ఆలివర్‌లకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మొగల్తూరు రోడ్‌లో భయానక వాతావరణాన్ని సృష్టిం చింది. మండలానికి చెందిన మేరీబాయి ఆమె మేనల్లుడు మార్కెట్ నుంచి మంగళగుంటపాలెం వెళ్లుతున్నారు.. ఆ సమయంలో మొగల్తూరు నుంచి వేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. సంఘటన స్థలంలోనే మేరీబాయి మృతి చెందింది. బైక్ నడుపుతున్న యువకుడికి తీవ్ర గాయా లయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ యాదగిరి చెప్పారు. అతివేగం వల్ల కంట్రోల్ చేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరి గిందని చెబుతున్నారు. చనిపోయిన మహిళకు, గాయపడిన యువ కుడికి, ధ్వంసమైన వాహనదారులకు న్యాయం చేయాలంటూ సంఘటన స్థలం వద్ద ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే నాయకర్ సంఘటన స్థలానికి చేరుకుని వారితో మాట్లాడారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : ఇంటి వద్ద మోటారు వేయిస్తున్న ఒక యువకుడికి విద్యుత్ షాక్ తగలడంతో మృత్యువాత పడ్డాడు. ఏలూరులోని వంగాయిగూడెం ఆంజనేయస్వామి గుడి ప్రాంతానికి చెందిన దాసరి అశోక్ కుమార్ (36) ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్ హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం తన ఇంటి వద్ద వాటర్ మోటర్ ఆన్ చేయడానికి వెళ్లగా షాక్‌కు గురయ్యాడు. అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొమ్ముచిక్కాలలో యువకుడు..

పోడూరు, ఆగస్టు, 7 : పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో ఒక యువకుడు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గ్రామంలోని పెదపేటకు చెందిన ఈతకోట సురేష్ (23) మంగళవారం రాత్రి డాబా పైకి వెళ్లాడు. డాబా శ్లాబ్‌పై నాచు ఉండటంతో వర్షం చినుకులకు కాలు జారి ఆ డాబాకు సమీపంలో ఉన్న విద్యుత్ వైర్లు కాలికి తగిలి షాక్ కొట్టడంతో డాబా పైనుంచి కిందకు పడిపోయాడు. పాలకొల్లు ప్రభు త్వాసు పత్రికి తరలించగా అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు సురేష్‌కు ఎడాదిన్నర క్రితం వివాహం జరిగింది. అతని భార్య ప్రస్తుతం గర్భవతి. ఎస్ఐ డి.రామ్‌కుమార్ కేసు నమోదు చేసి దరాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : పురుగుమందుతాగి తీవ్ర అస్వస్థతకు గురై గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి మృతి చెందాడు. ఏలూరు గొల్లాయిగూడెం కాలనీకి చెందిన పుట్టా నాగరాజు (50)కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈనెల 5వ తేదీ ఉదయం నాగరాజు పురుగుమందు తాగాడు. అతనిని ఏలూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్ళగా మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్ళారు. అక్కడ చికిత్స

క్రైం కార్నర్

పొందుతున్న అతను బుధవారం రాత్రి మృతి చెందాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : జాతీయ రహదారిపై ఎలాంటి జాగ్రత్తలు లేకుండా లారీ పార్కింగ్ చేయడంతో అతి వేగంగా వెళ్తున్న మోటారు సైకిల్ ఢీ కొనడంతో నలుగురు తీవ్ర గాయాలకు గురయ్యారు. ప్రమాదం జరిగిన రోజు భర్త మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్య బుధవారం మృతి చెందింది. విజయవాడనకు చెందిన నిర్మల్‌నాయక్ (40) అతని భార్య పింకి నాయక్ (35), కుమార్తె స్విష్టి, నిర్మల్‌నాయక్ సోదరుడు మౌలాలీ నాయక్‌లు కలిసి మోటారు సైకిల్‌పై ఈనెల 4వ తేదీన ద్వారకా తిరు మలలోని స్వామి దర్శనానికి వెళ్ళారు. తిరిగి వస్తుండగా ఏలూరు సమీపంలోని మెయిన్‌బైపాస్ మదీనా హోటల్ ఎదురుగా ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వీరంతా తీవ్ర గాయాలకు గురవగా విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నిర్మల్‌నాయక్ 5వ తేదీన మృతి చెందగా పింకినాయక్ బుధవారం మృతి చెందింది. దీంతో ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. ఏలూరు రూరల్ ఎస్ఐ కె.రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి

లింగపాలెం, ఆగస్టు 7: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందాడు. లింగపాలెం మండలం మటంగూడెం గ్రామానికి చెందిన శీకాకొల్లు ఆనందరావు (35) మటంగూడెం నుంచి ధర్మాజీగూడెం వైపు వస్తుండగా హోలీ ట్రినిటీ పాఠశాల వద్ద కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి పడిపోయాడు. తీవ్రగాయాలవడంతో చికిత్స నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి మరణించినట్లు పోలీసులు తెలిపారు. భార్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెన్నారావు తెలిపారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.

రామానుజపురంలో మహిళ దారుణహత్య





హత్యకు గురైన సాయిలక్ష్మి..పిల్లలతో(ఫైల్)

కొయ్యలగూడెం, ఆగస్టు 7: మండలంలోని రామా నుజపురంలో ఒక మహిళ హత్యకు గురైంది. సీఐ మధుబాబు తెలిపిన వివరాల ప్రకారం రామానుజపురం గ్రామానికి చెందిన రాజనాల సూర్య చంద్రానికి తడికల పూడికి చెందిన సాయిలక్ష్మికి (35) పదేళ్ల క్రితం వివాహమైంది. అయితే కొంత కాలంగా భార్యభర్తలు గొడవ పడుతున్నారు. గ్రామంలోని పెద్దలు పలు మార్లు సర్దుబాటు చేశారు. ఈ గొడవల నేపథ్యంలో భర్త బుధవారం మధ్యాహ్నం భార్యను కత్తితో అతికిరాతకంగా మెడపై నరి కాడు.దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పట్టపగలే ఈ దారుణం జరగటంతో గ్రామస్థులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. సంఘటన స్థలానికి డీఎస్పీ సురేష్‌కుమార్ రెడ్డి, సీఐ మధుబాబు చేరుకుని వివరాలు సేకరించారు. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి

న్యాయం చేయాలని డిపో ఎదుట బంధువుల ధర్నా



డిపో ఎదుట ఆందోళన

జంగారెడ్డిగూడెం,ఆగస్టు 7 : మండలంలోని గురవాయిగూడెంలో బుధ వారం ఆర్టీసి బస్సు ఢీకొని వాసమాల నరేంద్ర (30) మృతి చెందాడు. దీంతో మృతుని బంధువులు ఆర్టీసి డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. నరేంద్ర మండలంలోని నాగులగూడెం గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. అతని భార్య ఆమె పుట్టిల్లు ద్వారకా తిరుమల మండలం కోడిగూడెం వెళ్ళింది.నరేంద్ర బుధవారం తన భార్య దగ్గరకు వెళ్లి తిరిగి వస్తుండగా గురవాయిగూడెం వద్ద జంగారెడ్డిగూడెం నుంచి ఏలూరు వెళ్తున్న ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి.



వివరాలు తెలుపుతున్న ఎస్పీ కిశోర్.. అరెస్టు అయిన నిందితుడు

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

గతంలోనూ పోక్సో కేసు.. బెయిల్‌పై ఉండగా ఘాతుకం

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : కుటుంబ సభ్యుల మధ్యలో పడుకున్న బాలికను అపహరించుకుపోయి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ కిశోర్ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. నూజివీడు రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో కుటుంబ సభ్యుల మధ్యలో పడుకున్న ఐదేళ్ల బాలికను నాల్గో తేదీ అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకుపోయి అత్యా చారానికి పాల్పడ్డాడు. అర్థరాత్రి రెండున్నర గంటల సమయంలో అటుగా వెళ్తున్న రైతు బాలికను గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. నైట్‌బీటు పోలీసులు అక్కడకు చేరుకుని గాయాలతో ఉన్న బాలికను తొలుత నూజివీడు ప్రభుత్వాసుపత్రి అనంతరం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. బాలిక నుంచి నేరస్థుడి ఆనవాళ్లను అడిగి తెలుసుకున్నామన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగించినట్టు చెప్పారు. డాగ్ స్క్వాడ్‌లు, క్లూస్ టీమ్‌లను కూడా రంగంలోకి దించి ఆధారాలు సేకరించామన్నారు. నిందితుడు గుంటూరు, పల్నాడు జిల్లాల వైపు ప్రయాణిస్తున్నాడని సమాచారం ఉండడంతో అక్కడ అధికారులతో మాట్లాడి పల్నాడు జిల్లా రెంటచింతల మండలం కుమ్మరికోట గ్రామానికి చెందిన నేరస్థుడిని అరెస్టు చేశామన్నారు. రెంటచింతలకు చెందిన మిరియాల జయరావు (33) గతంలో ఆ జిల్లా పరిధిలోని ఏడు సంవత్సరాల బాలికపై అత్యాచారానికి పాల్పడగా అతనిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. బెయిల్‌పై బయటకు వచ్చిన అతను ప్రస్తుతం లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడన్నారు. నూజివీడుకు లారీ కిరాయి నిమిత్తం వచ్చిన అతను ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని ఎస్పీ చెప్పారు. గతంలో అతను పొందిన బెయిల్ కూడా రద్దు చేయిస్తామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ జరిపి అతనికి శిక్ష పడేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఏలూరు డీఎస్పీ ఈ శ్రీనివాసులు, నూజివీడు సీఐ రామకృష్ణ, భీమడోలు సీఐ రవికుమార్, నిడమర్రు సీఐ శుభాష్, ఏలూరు టూటౌన్ సీఐ ప్రభాకర్, ఎస్ఐలను ఎస్పీ అభినందించారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ స్వరూపరాణి, ఏలూరు నుంచి బదిలీ అయిన డీఎస్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. న్యాయం చేయాలంటూ బంధువులు జడ్పీటీసీ బాబ్జీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఎదు రుగా ధర్నా చేపట్టారు. ఆర్టీసీ డీఎం, గంగాధరరావు, సీఐ రాజేష్ నిరసన కారుల దగ్గరకు వచ్చి ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

భీమవరం క్రైం, ఆగస్టు 7 : భీమవరం రెండవ పట్టణం 31వ వార్డులో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు భీమవరం రెండవ పట్టణ ఎస్ఐ రెహ్మాన్ తెలిపారు. విజయనగరానికి చెందిన సాజుబిల్లి పాపియ్య (56) ప్రస్తుతం భీమవరంలో ఉంటున్నారు. గతంలో అక్కడ జరిగిన ఒక హత్య కేసులో పదేళ్ళు జైలు శిక్ష అనుభవించి జైలులో సత్ప్రవర్తన కారణంగా 2021 సంవత్సరంలో విడుదలయ్యారు. భీమవరంలో ఉంటున్న భార్య కుమారుడు దగ్గరకు చేరుకున్నా ఒంటరిగా వేరొక చోట ఉంటున్నాడు. మద్యానికి బానిస కావడంతో పాటు అధికంగా మద్యం తాగి ఉరి వేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.అతని కుమారుడు చిన్నం నాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి


ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్

లింగపాలెం, ఆగస్టు 7: వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. లింగపాలెం పీహెచ్‌సీని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో జ్వరాలు అధికంగా ఉన్నాయని, అయినా సిబ్బంది అం దుబాటులో లేకపోవడం ఏమిటని నిలదీశారు. ఇక్కడ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయటం లేదని, వైద్యసేవలు అందుబాటులో ఉండడం లేదంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆస్పత్రిని తనిఖీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఓపీ రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో శుభ్రతపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు మార్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మోరంపూడి మల్లిఖార్జున్‌రావు, టి.రాధాకృష్ణ, చెన్ను శ్రీనివాసయాదవ్, ఎ.అజయ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం

కామవరపుకోట, ఆగస్టు 7 : చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సీఎం నిధులు కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, మండల తెలుగుదేశం అధ్యక్షులు కిలారు సత్యనారాయణ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గ పర్యటనలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. జిల్లా మంత్రులు కొలుసు పార్థసారధి, రామానాయుడుకు ఈ మేరకు కృతజ్ఞతలు తెలిపారు. నిధులు కేటాయింపు విషయంలో ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఏలూరు రూరల్, ఆగస్టు 7: గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేపట్టిన మీకోసం, మీ చింతమనేని కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏలూరు రూరల్ మండలంలోని పత్తికోళ్లలంక, పైడిచింతపాడు గ్రామాల్లో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమైన ఆయన పలు సమస్యల పై వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లేరులో ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నంబూరి నాగరాజు, టీడీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, రవి, పెద్దిరాజు, సైదు కృష్ణ, వెంకటేశ్వరరావు, జయరాజు, పెనుమాక ప్రభాకర్‌రావు, ముంగర మన్మధకుమార్, సురేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తహసీల్దార్ల నియామకం

కొయ్యలగూడెం, ఆగస్టు 7: మండల తహసీల్దార్‌గా చెల్లన్న దొర బధవారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది, వీఆర్వోలు, అభినందనలు తెలిపారు.

● చింతలపూడి : మండల తహసీల్దార్‌గా ప్రమద్వారా డిప్యూటీ తహసీల్దార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నిమిత్తం వచ్చిన వీవీవీ గోపాలకృష్ణ రాజమండ్రి బదిలీ కావడంతో అయినవిల్లిలో పనిచేస్తున్న ప్రమద్వారను ఇక్కడ నియమించారు. గతంలో ఈమె సూపరింటెండెంట్‌గాను, తహసీల్దార్‌గా కూడా పనిచేసి అందరికి పరిచితులే.

ఉపాధి వేతన బకాయిలు విడుదల చేయాలి

ఏలూరు కార్పొరేషన్, ఆగస్టు 7 : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని డ్వామా పీడీ రాముకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా పీడీ తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పి.రామకృష్ణ, అధ్యక్షులు ఎం.జీవరత్నం, దానియేలు, ఆనందరావు, జానురాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు రూరల్, ఆగస్టు 7: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. తొలుత జడ్పీ కార్యాలయం నుండి కలెక్టరేట్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఈదుచర్ల భూషణం మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు, నాలుగు తరగతుల విలీన ప్రక్రియ ఆపాలని, ఈ విద్యాసం వత్సరం నుంచే తల్లికివందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు డి.వినోద్, ఎం.క్రాంతి, సిహెచ్ డానియేల్, ఎం.ప్రకాష్, కె.సాయి, జి.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

డయేరియాపై విద్యార్థులకు అవగాహన

కామవరపుకోట, ఆగస్టు 7 :తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వైద్య సిబ్బంది బుధవారం డయేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వాడిన కొబ్బరిబొండాలు, టైర్లు, హెచ్‌ఎం సర్వేశ్వరరావు, ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

కామవరపుకోట, ఆగస్టు 7 : వీరిశెట్టిగూడెంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ భారతాల రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. మూడు రోజులుగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురియడంతో గ్రామంలోని పల్లపు ప్రాంతాలలో నీరు నిలిచిపోయిందన్నారు ఎస్సీ ఏరియాలోని నివాసాల్లోకి వర్షపు నీరు రావడంతో ప్రజలు ఉండలేకపోతున్నారని, అధికారులు తక్షణ చర్యలు తీసుకుని నీటి నిల్వలు లేకుండా చూడాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రమేష్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యశ్రీ ఆవిర్భావ దినోత్సవం

భీమడోలు, ఆగస్టు 7 : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య శ్రీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఏలూరు టూ టౌన్, ఆగస్టు 7: సిటీ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు బిషప్ జాన్ ఎస్‌డీ రాజు తెలిపారు. సీఎస్ఐ క్రైస్ట్ చర్చ్‌లో బుధవారం ఎన్నిక నిర్వహించారు. నగరంలో వివిధ పాస్టర్స్ ఫెలోషిప్‌ల అసోసియేషన్లైన సీఎస్ఐ, బాప్టిస్ట్, లూథరన్, పెంతికోస్తు, సాల్వేషన్ ఆర్మీ, ఆర్‌సీఎం, బైబిల్ మిషన్, పెనుయేలు, ఇండిపెండెంట్‌ల చర్చ్‌ల పాస్టర్లు కలిసి నూతన కార్యవర్గంగా ఏర్పాడ్డారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిషప్ ఎలిషారాజు అధ్యక్షత వహించారు. చీఫ్ ప్యాట్రన్స్‌గా బిషప్ జయరావు పొలిమేర, బిషప్ జాన్ ఎస్‌డీ రాజు, బిషప్ ఎలిషా రాజు ఎన్నికయ్యారు. సలహాదారులుగా రెవరెండ్ ఎం.జ్యోతిరాజు, రెవరెండ్ సాల్మన్ రాజు, గౌరవాధ్యక్షుడిగా రెవరెండ్ జీ.పాల్ ఆశీర్వాదం, అధ్యక్షుడిగా రెవరెండ్ ఎబినేజర్ శాస్త్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యోహాన్, కోశాధికారిగా శ్యామ్‌సుందర్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ఎన్నికయ్యారు. క్రైస్తవ సంస్థల ప్రతినిధులు, గురువులు, దైవసేవకులు పాల్గొన్నారు.

డోలక్ గురువు అప్పారావు దంపతులకు సన్మానం

జంగారెడ్డిగూడెం, ఆగ స్టు 7 : ఎ.పోలవరం గ్రా మానికి చెందిన డోలక్ గురువు మండేటి అప్పా రావు దంపతులకు బుధవారం ఆయన వద్ద శిక్షణ పొందిన శ్రీవాణీ వాసవీ కన్యకా పరమేశ్వరి భజన బృందం ఆధ్వర్యంలో సన్మానించారు. మాజీ సర్పంచ్ నాదెండ్ల కృష్ణ, పసుపులేటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వీఏవోలను తొలగించవద్దు

ఉంగుటూరు, ఆగస్టు 7 : రాజకీయ రంగు పులిమి కొంత మంది వీఏవోలను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని వీఏవోల సంఘం నాయకురాలు షేక్ సుభాషిణి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం ముందు బుధవారం జరిగిన ఆందోళనలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లే అప్పాయింట్‌మెంట్ ఉందా అని అడగడం బాధాకరమన్నారు. మండలంలో 54 మంది పని చేస్తుండగా కొంత మందిని తప్పించే ప్రయత్నం మానుకోవాలని కోరారు. సీరా అప్పారావు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను ఆదుకోవాలి


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

ఏలూరు కార్పొరేషన్, ఆగస్టు 7 : వ్యవసాయం తరువాత అతిపెద్ద పరిశ్రమగా గుర్తించబడిన చేనేత పరిశ్రమను ఆదుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారపుపేటలోని వీవర్స్ కాలనీలో శనివారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరిస్తున్న చేనేత కార్మిక వ్యతిరేక విధానాలవలన చేనేతపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురై దుర్భర జీవితాలు గడుపుతున్నారని అన్నారు. చేనేత నేస్తం పథకాన్ని రూ.26 వేల నుంచి రూ.36 వేలకు పెంచాలన్నారు. చేనేత పరిశ్రమపై జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలన్నారు. జౌళి శాఖ నుంచి చేనేతను విడదీసి చేనేత పరిశ్రమను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు గుత్తి పోతురాజు, మాడా వెంకటేశ్వ రరావు, పిచ్చుక నాగేశ్వరరావు, బళ్ళ కోటేశ్వరమ్మ, మాడా నాగరాజు, బళ్ళ రవికుమార్, ముప్పన నాగేశ్వరరావు, నెల్లూరి మంగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదుకుంటాం : ఎంపీ



ఏలూరు టూ టౌన్, ఆగస్టు 7: చేనేత కార్మికులను ఆదుకుంటామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయం తరువాత అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్నది చేనేత రంగమని అన్నారు. చేనేత కార్మికుల అకుంఠిత దీక్షతో అద్భుతంగా వస్త్రాలు తయారు చేస్తారని చేనేత వస్త్రాలను ఎగుమతి చేయడం వలన విదేశి మారక నిల్వలకు తోడ్పడుతుందన్నారు. కార్మికులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

పూర్వ వైభవం తీసుకొస్తాం


చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు టూ టౌన్, ఆగస్టు 7: చేనేత కార్మికులకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఎమ్మె ల్యే బడేటి రాధాకృష్ణయ్య (చం టి) అన్నారు. టీటీడీ కల్యాణ మండపంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొ న్న ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ చేనేత వృత్తులకు ప్రాధాన్యం వస్తువులకు ప్రాచుర్యం కల్పిస్తామన్నారు. చేనేత రంగంపై ఆధారపడిన లక్షా 50 మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. మహాత్మగాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వానపల్లి నాగరాజు, మాజీ కార్పొరేటర్ ఉమామహేశ్వరరావు, పద్మశాలి సంఘం అధ్యక్షులు వి.రామకృష్ణ, సత్యనారాయణ, వెంకట్రావు, జె.బాలాజీ, చంద్రారావు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ఏలూరు రూరల్ : చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు ఆర్డీవో ఎస్ఎస్‌కే ఖాజావలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చేనేత కళాకారుల్ని ఘనంగా సత్కరించారు. ఆర్డీవో ఖాజావలీ, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాద్ మాట్లాడుతూ చేనేత వారసత్వ సంపద అన్నారు. చేనేత జౌళిశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ నాగలక్ష్మి

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 7 : స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 16 అంశాలను కౌన్సిల్ ఆమోదం కోసం సభ్యుల ముందుంచారు. పట్టణంలో ఉన్న సుమారు 1500 వీధి కుక్కల సమస్యను పరిష్కరించేందుకు రూ.35 లక్షలు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయుటకు కౌన్సిల్ ముందుంచారు. అంతకంటే తక్కువ ఖర్చు చేయడానికి పునరాలోచించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు కోరగా అందుకు ఒక కమిటీని నియమిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. పలువురు కౌన్సిలర్లు వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని చైర్‌పర్సన్‌ను కోరారు. మున్సిపల్ కమిషనర్ జె.నరేంద్రకుమార్, వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీరత్నం, కౌన్సిలర్లు, మున్సిపల్ డీఈ, ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీ బకాయిలు చెల్లించాలి

ఏలూరు రూరల్, ఆగస్టు 7: ఎంఎస్ఎంఏలకు రావాల్సి ఉన్న రూ.20 కోట్ల సబ్సిడీ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చిన్న, మధ్యతరహా పరిశ్రమల అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ నిడదవోలు వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో యువతకు ఉద్యోగాల కల్పనలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న చిన్నతరహా పరిశ్రమలు ఉత్పత్తి, మార్కెట్ రంగాల్లో సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. ఎంఎస్ఎంఈలు ఎక్కువగా వర్కింగ్ క్యాపిటల్ కొరత ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇన్‌సెన్‌టీవ్ రాయితీలు సకాలంలో అందితే వాటి నిర్వహణలో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రెండేళ్ళుగా 229 మంది లబ్ధిదారులకు రూ.20 కోట్ల బకాయిలు ఉన్నాయని, తక్షణమై బకాయిలు ఆయా పరిశ్రమలకు అందించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రేపు ఆదివాసి ఆవిర్భావ దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న గారయ్య

వేలేరుపాడు, ఆగ స్టు 7: ప్రపంచ ఆది వాసి ఆవిర్భావ దినో త్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహిం చేందుకు గిరిజనులు ముందుకు కదలాలని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో దారయ్య మాట్లాడారు. ఆదివాసీ గిరిజన సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. సీపీఐ నాయకులు పి.ప్రసాద్, బి.అర్జున్, కామయ్య, గంగరాజు, చంద్రారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గోతులు పూడ్చివేత

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 7 : దేవులపల్లి-లక్కవరం రహదారిలో కల్వర్టు వద్ద రోడ్డు గోతులు పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. విషయం తెలుసుకున్న లక్కవరం ఎస్ఐ సుధీర్‌బాబు స్పందించి ఆర్‌అండ్‌బీ డీఈ హరికృష్ణ, ఏఈ రజనీ సహకాంతో జేసీబీతో గోతుల్లో గ్రావెల్, క్రష్ పౌడర్ గోతులను పూడ్చిం చారు. ప్రయాణికులు ఎస్ఐ సుధీర్‌బాబు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

టయోటా షోరూం ప్రారంభం


షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు టూ టౌన్, ఆగస్టు 7: టయోటా కిర్లోస్కర్ మోటర్ వాహనాల షోరూంను ఏలూరు కెనాల్‌రోడ్డులో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. ఈ షోరూమ్‌లో అన్ని రకాల టయోట వాహ నాల ప్రదర్శన టెస్ట్ డ్రైవ్ సౌకర్యం ఉంటుందని టయోట సౌత్‌జోన్ హెడ్ మహారాజ తెలిపారు. టయోట వాహనాలకు ముందుగా బుకింగ్స్ స్వీకరి స్తామని ఏపీ టయోట హెడ్ నికిల్ తెలిపారు. ఏరియా మేనేజర్ శశికాం త్, టయోట చైర్మన్ రమేష్‌బాబు, మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీచంద్ర, సీఈఓ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పొలంబడితో ఆరోగ్యకరమైన పంటలు

టి.నరసాపురం, ఆగస్టు 7: పొలంబడి ద్వారా రైతులు ఆరోగ్యకరమైన పం టలు పండించవచ్చని చింతలపూడి వ్యవసాయ సంచాలకులు బి.నాగకుమార్ అన్నారు. తిరుమలదేవిపేటలో బుధవారం మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగకుమార్ మాట్లాడుతూ పొలంబడిలో పండించిన పంటకు నాణ్యతా ప్రమాణాలు పరీక్ష చేయించాలన్నారు. ఎంఏవో సుమలత, ప్రసాద్, బాలాజీ, రైతులు, రైతుసేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ పనులను పూర్తి చేయాలి

ద్వారకాతిరుమల, ఆగస్టు 7: తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎం.నాగులపల్లి, గోపాలపురం, పి.కన్నాపురంలో సంఘ జిల్లా నేతలు రైతులతో కలసి పర్యటించి, తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువను పరిశీలించారు. రైతు సంఘ నేత కట్టా భాస్కరరావు మాట్లాడుతూ నాగులపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 10న తాడిపూడి ఆయకట్టు రైతుల సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. దెందులూరు, ద్వారకాతిరుమల మండలాల రైతులు పాల్గొనాలని కోరారు. నాగరాజు,రవి, మురళి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


సదస్సులో మాట్లాడుతున్న జడ్జి రత్న ప్రసాద్

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : మహిళలకు ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన కల్పించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న లోక్ అదాలత్ భవనంలో ధరణి మహిళా అభ్యుదయ సంఘం (సెక్స్ వర్కర్స్) సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రత్న ప్రసాద్ మాట్లాడుతూ బుద్ధదేవ్ కర్మాస్కర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పశ్చిమ బెంగాల్ కేసుపై ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులోని అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పీవీఎస్ మునేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పొందడంలో గాని, మరే ఇతర సమస్యలు ఎదురైనా జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చాన్నారు. ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు, మహిళా అభ్యుదయ సంఘం ప్రాజెక్టు ఆఫీసర్ విష్ణుతేజ, అధ్యక్షురాలు రత్నకుమారి, డీసీపీవో సూర్యచక్రవేణి, దిశ ఎస్ఐ కాంతి ప్రియలు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం


పెదవేగిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పోలవరం, ఆగస్టు 7 :తల్లిపాలే శిశువులకు అమృతధార అని పట్టిసీమ అంగన్వాడీ వర్కర్లు శిశువుల తల్లులకు అవగాహన కల్పించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం పట్టిసీమలో అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలకు, గర్భిణులకు తల్లిపాల వలన ప్రయో జనాలపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది, ఆశ, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

● లింగపాలెం : తల్లిపాలతోనే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యమని వేములపల్లి సర్పంచ్ నత్తా దివ్యదీప్తి అన్నారు. వేములపల్లిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, దివ్యదీప్తి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● కామవరపుకోట : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కామవరపుకోట, తడికలపూడిలని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద సూపర్‌వైజర్లు బీవీల్ మంగాదేవి, వీరకుమారి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, స్థానికులు పాల్గొన్నారు.

● పెదవేగి : తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేష్ఠమని వేగివాడ సర్పంచ్ పంది ప్రభావతి సూర్యచంద్రరావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పెదవేగి మండలం వేగివాడలోతల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లిపాలలో ఉండే పోషకాలు, తల్లిపాలు తాగి పెరిగే బిడ్డ ఆరోగ్యంపై ఐసీడీఎస్ విజయరాయి సెక్టారు సూపర్‌వైజర్ మేరీబాయి అవగాహన కల్పించారు. మహిళా సంరక్షణ కార్యదర్శి, సీహెచ్ కృష్ణకుమారి, ఎంఎల్‌హెచ్‌వీ సంపత్, ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం :పర్రెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింత లకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.లక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ రాంబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఏరియా ఆస్పత్రిలోని పలు విభాగాల కౌన్సిలర్లు మోహన్, శ్రీనివాసరావు, ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఉంగుటూరు :గోపాలపురంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సభకు సెక్టార్ సూపర్ వైజర్ శారదామణి అధ్యక్షత వహించారు. తల్లులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే బలమైన ఆహర పదార్థాల గురించి భీమడోలు సీడీపీవో కె.విజయలక్ష్మి వివరించారు.

● కొయ్యలగూడెం : పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. తల్లిపాల యొక్క అవశ్యకతను తెలిపామని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని స్వర్ణకుమారి అన్నారు. సూపర్‌వైజర్ నయోమిరాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● కుక్కునూరు : కుక్కునూరు-3అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం కోసం తల్లిపాలు అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.మయూరి అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఏలూరు క్రైం : ఏలూరు కండ్రికగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద మహిళలకు, గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ నిఖిత మాట్లా డుతూ తల్లిపాలలోనే పోషకాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంగ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సీఆర్‌ఆర్‌లో క్యాంపస్ సెలక్షన్లు

ఏలూరు అర్బన్, ఆగస్టు 7 : విశాఖలోని దివీస్ ల్యాబ్స్‌లో ట్రైనీ ఉద్యోగాలు, గ్రాడ్యుయేట్ అప్రంటీస్ ఉద్యోగాల భర్తీకి బుధవారం స్థానిక సీఆర్‌ఆర్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించారు. ఎంపికైన 60 మంది విద్యార్థులను కరస్పాండెంట్లు కొడాలి సుబ్బారావు, కానాల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రామరాజు, కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధి రాజేష్ అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదపాడు, ఆగస్టు 7 : లైన్ల మరమ్మతు నిమిత్తం శుక్రవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ వై.రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతముప్పర్రు సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తూరు, కొత్తముప్పర్రు, పాతముప్పర్రు, జయపురం, వీరమ్మకుంట, వెంకటాపురం గ్రామాలకు, పెదపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని పెదపాడు, నాయుడుగూడెం, రాజుపేట, సత్యనారాయణపురం, సత్యవోలు, గుడిపాడు, కొణికి, రాళ్లపల్లివారిపాలెం, ఖాజీగూడెం, గోగుంట, తోటగూడెం, వసంతవాడ, పునుకొల్లు గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

నేడు పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు

భీమడోలు, ఆగస్టు 7 :స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో మండల విద్యాశాఖాధికారి భాస్కర్‌కుమార్ అధ్యక్షతన పాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల విధివిధానాలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లను ఎంఈవో పరిశీలించారు. గురువారం మండలంలోని 44 మండల ప్రాథమిక, ప్రాథమి కోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరుగుతాయని ఈ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, అభివృద్ధి జరగడానికి అవకాశం ఉందన్నా రు. విద్యార్థుల తల్లిదండ్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ ఎన్నికలపై విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలన్నారు. హెచ్‌ఎం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

● టి.నరసాపురం :మండలంలోని 60 ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని ఎంఈవో -1, టి.రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు వచ్చి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా సహకరించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్ప రాజకీయ నాయకులు, మీడియాకి పాఠశాల పరిసరాల్లోకి అనుమతి లేదన్నారు.

10న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ఏలూరుకార్పొరేషన్, ఆగస్టు 7 : ఏలూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అగ్రహారంలోని రామకోటి ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు లయన్స్ నాయకులు మానేపల్లి రామారావు తెలిపారు.

సత్యసాయి మోటారుకు మరమ్మతులు

పోలవరం, ఆగస్టు 7 : పట్టిసీమలో ఉన్న సత్యసాయి మంచినీటి పథకం మోటారు పాడవ్వడంతో పోలవరం, పట్టిసీమ, గూటాల, కొత్తపట్టిసీమ, ఇటుకలకోట, వింజరం పంచాయతీలకు మంచినీటి సరఫరా రెండు రోజులుగా నిలిచిపోయింది. మోటారు మరమ్మతులు చేసి పునరుద్ధరిస్తున్నామని బుధవారం కాంట్రాక్టర్ సత్యనారాయణ తెలిపారు. సత్యసాయి మంచినీటి సరఫరా జరిగే పైపులైన్లు పట్టిసీమ వద్ద 10 మీటర్ల మేర పగిలిపోవడంతో సత్యసాయి సిబ్బంది మూడు రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు. గురువారానికి మంచినీటి సరఫరా పునరుద్ధరిస్తామని సత్యసాయి సిబ్బంది మామిడిపల్లి సత్యనారాయణ తెలిపారు. మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజానీకం గోదావరి నీటిని వినియోగిస్తున్నారు. వరదల నేపథ్యంలో గోదావరి నీటిని నేరుగా తాగడం వలన పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని నీటిని కాచి, చల్లార్చి, వడగట్టి తాగాలని పోలవరం సామాజిక వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు కృష్ణంరాజు, త్రివిక్రమ్ సూచించారు.

ఏలూరు బార్ నూతన కార్యవర్గం


నూతనంగా ఎన్నికైన బార్ కార్యవర్గం

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : ఏలూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరు బార్ అసోసియేషన్‌కు ఈ నెల 2వ తేదీన జాయింట్ సెక్రటరీ పోస్టుకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన పోస్టులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపికైన నూతన కార్యవర్గం సభ్యులచేత ఎన్నికల ప్రధానాధికారి ఎంవీ నారాయణరాజు ఎన్నికల అధికారులైన ఎస్ఎంఎం నాగరాజు, సీహెచ్ఎస్ సుధీర్ ప్రమాణస్వీకారం చేయించారు. బార్ అధ్యక్షుడిగా కోనే సీతారామారావు (సీతారామ్), ఉపాధ్యక్షుడిగా మాండ్రు రాజేంద్ర, ప్రధాన కార్యదర్శిగా చింతమనేని రమేష్, సంయుక్త కార్యదర్శిగా నోముల రాముడు, ట్రెజరర్‌గా బందెల నానాజీ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా తిగిరిపల్లి సుబ్బారావు, లైబ్రరీ సెక్రటరీగా ఎంజీవీఎస్ ఫణికుమార్, మహిళా ప్రతినిధిగా పుట్టా కనకదుర్గా భవానీ, బార్ గౌరవాధ్యక్షులుగా అబ్బినేని విజయ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పూలమాలలతోను, దుశ్శాలువాలతోను ఘనంగా సత్కరించారు.

ఆర్గానిక్ ఫామింగ్ పై శిక్షణ

ఏలూరు రూరల్, ఆగస్టు 7: ఆర్గానిక్ ఫామింగ్ పై ఈనెల 8,9,10వ తేదీల్లో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లో క్లాప్‌మిత్రలకు శిక్షణ అందించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్‌విశ్వనాద్ తెలిపారు. డీపీవో కార్యాలయంలో బుధవారం జిల్లాలోని విస్తరణ అధికారులు, డీఎల్‌పీవోలతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ, సీడబ్ల్యూసీ, వర్మికం పోస్ట్‌పై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

ఘనంగా బీసీల రాజ్యాంగ హక్కుల సాధన దినం

ఏలూరు రూరల్, ఆగస్టు 7: బీసీల రాజ్యాంగపరమైన హక్కుల సాధన దినం మండల్‌డేను బుధవారం స్థానికంగా ఏలూరు జిల్లా యాదవ సంఘ, బీసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మండల కమిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమ లు చేయాలని డిమాండ్ చేశారు. ఎ.రామారావు, టి.సూర్యనారాయణ, సీహెచ్.శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, కె.బుజ్జి, జి.రామారావు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నూతన పాఠశాల ప్రారంభం

వేలేరుపాడు, ఆగస్టు 7: గోదావరి వరదల కారణంగా 2002 జూలైలో గ్రామాలను ఖాళీ చేసి చెల్లావారిగూడెం ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి తరలివెళ్ళిన శ్రీరామపురం, జగన్నాథపురం గ్రామాల ప్రజలు రెండేళ్లుగా అక్కడే నివాసముంటు న్నారు. పిల్లలు చదువుకునేందుకు పాఠశాల లేకపోవడంతో గత ప్రభుత్వంలో అధి కారులకు తమ కాలనీలో పాఠశాల ఏర్పాటు చేయాలని కోరినా పట్టించుకోలేదు. ప్రభుత్వం మారిన అనంతరం కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యను తీసుకెళ్ళడంతో తక్షణమే అక్కడ పాఠశాల ప్రారంభించాలని ఆదే శాలజారీ చేయడంతో వేలేరుపాడు, జంగారెడ్డిగూడెం ఎంఈఓ శ్రీనివాసరావు, రాములు, బుధవారం ప్రాథమిక పాఠశాలను ప్రారంభించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ సన్మానం చేశారు. టీడీపీ నాయకులు ఎం.పుల్లారావు, సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షుడు జి.ఆదినారాయణ, సంజయ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కోళ్లవ్యర్థాల వాహనం పట్టివేత

పెదపాడు, ఆగస్టు 7 : చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు కోళ్లవ్యర్థాలను తరలిస్తుండగా తనిఖీలు నిర్వహించి రాజుపేట వద్ద ఐషర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లుగా ఎస్సై కె.శుభ శేఖర్ తెలిపారు. వాహన, చెరువు యజమానులు, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హెల్మెట్ ధరించాలి

పెదపాడు, ఆగస్టు 7 : హెల్మెట్ ప్రాణాలకు భద్రత కల్పిస్తుందని పెదపాడు ఎస్ఐ కె.శుభశేఖర్ అన్నారు. హెల్మెట్ ధరించడంపై ద్విచక్ర వాహనదారులకు కలపర్రు టోల్‌గేట్ వద్ద బుధవారం అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైతే హెల్మెట్ ధరించినట్లయితే ప్రాణాపాయం నుంచి బయట పడతారన్నారు. ట్రాఫిక్‌ను నియంత్రిం చడంలో పోలీసు లకు సహకరించాలని కోరారు.


వివరాలు తెలుపుతున్న ఎస్పీ కిశోర్.. అరెస్టు అయిన నిందితుడు

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

గతంలోనూ పోక్సో కేసు.. బెయిల్‌పై ఉండగా ఘాతుకం

ఏలూరు క్రైం, ఆగస్టు 7 : కుటుంబ సభ్యుల మధ్యలో పడుకున్న బాలికను అపహరించుకుపోయి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ కిశోర్ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యా లయంలో బుధవారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడిం చారు. నూజివీడు రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో కుటుంబ సభ్యుల మధ్యలో పడుకున్న ఐదేళ్ల బాలికను నాల్గో తేదీ అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకు పోయి అత్యా చారానికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో అటుగా వెళ్తున్న రైతు బాలికను గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. నైట్‌బీటు పోలీసులు అక్కడకు చేరుకుని గాయాలతో ఉన్న బాలికను తొలుత నూజివీడు ప్రభుత్వాసుపత్రి అనంతరం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. బాలిక నుంచి నేరస్తుడి ఆనవాళ్లను అడిగి తెలుసుకున్నామ న్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగించినట్టు చెప్పారు. డాగ్ స్క్వాడ్‌లు, క్లూస్ టీమ్‌లను కూడా రంగంలోకి దించి ఆధారాలు సేకరించామన్నారు. నిందితుడు గుంటూరు, పల్నాడు జిల్లాల వైపు ప్రయాణిస్తున్నాడని సమాచారం ఉండడంతో అక్కడ అధికారులతో మాట్లాడి పల్నాడు జిల్లా రెంటచింతల మండలం కుమ్మరికోట గ్రామానికి చెందిన నేరస్తుడిని అరెస్టు చేశామన్నారు. రెంటచింతలకు చెందిన మిరి యాల జయరావు (33) గతంలో ఆ జిల్లా పరిధిలోని ఏడు సంవత్సరాల బాలికపై అత్యాచారానికి పాల్పడగా అతనిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. బెయిల్‌పై బయటకు వచ్చిన అతను ప్రస్తుతం లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడన్నారు. నూజివీడుకు లారీ కిరాయి నిమిత్తం వచ్చిన అతను ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని ఎస్పీ చెప్పారు. గతంలో అతను పొందిన బెయిల్ కూడా రద్దు చేయిస్తామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ జరిపి అతనికి శిక్ష పడేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఏలూరు డీఎస్పీ ఈ శ్రీనివాసులు, నూజివీడు సీఐ రామకృష్ణ, భీమడోలు సీఐ రవికుమార్, నిడమర్రు సీఐ శుభాష్, ఏలూరు టూటౌన్ సీఐ ప్రభాకర్, ఎస్ఐలను ఎస్పీ అభినందించారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ స్వరూ పరాణి, ఏలూరు నుంచి బదిలీ అయిన డీఎస్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఎస్టీ కమిషన్ రాక

నూజివీడు, ఆగస్టు 7: నూజివీడు నియోజకవర్గంలోని గ్రామంలో అత్యాచార యత్నానికి గురైన బాలిక కుటుంబాన్ని గురువారం ఎస్టీ కమిషన్ పరామర్శిం చనుంది. గ్రామానికి ఎస్టీ కమిషన్ రానున్నందున గురువారం ఉదయం 9 గంటలకు మండల స్థాయి అధికారులంతా హాజరు కావాలని నూజివీడు ఎంపీడీవో తెలిపారు.

జీవో 117 ను రద్దుచేయాలి

నూజివీడు, ఆగస్టు 7: పదిమందిలోపు పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాల లను మూసివేయాలన్న రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు ప్రభు త్వాన్ని కోరారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూల్లో విలీనం చేయటం వల్ల ప్రాథమిక పాఠశాలలో పిల్లలు తగ్గారన్నారు. ప్రాథమిక పాఠశాలలను రద్దుచేయటం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లలకు ప్రాథమిక విద్యకు దూరం చేయటమేనన్నారు. గతంలో ఉన్నత పాఠశాలల్లో కలిపిన మూడు, నాలుగు, ఐదు తరగతులను మరలా తిరిగి ప్రాథమిక పాఠశాలల్లో క లిపి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. పాఠశాలల మూతతో మధ్యాహ్నం భోజన కార్మికులకు, ఆయాలకు, ఉపాధి పోతుందన్నారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాల ను నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నూజివీడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, యూనియన్ నాయకులు శిఖా ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

రామానుజపురంలో మహిళ దారుణ హత్య

కొయ్యలగూడెం, ఆగస్టు 7: మండలంలోని రామా నుజపురంలో ఒక మహిళ హత్యకు గురైంది. సీఐ మధుబాబు తెలిపిన వివరాల ప్రకారం రామానుజపురం గ్రామానికి చెందిన రాజనాల సూర్య చంద్రానికి తడికల పూడికి చెందిన సాయిలక్ష్మికి (35) పదేళ్ల క్రితం వివా హమైంది. అయితే కొంత కాలంగా భార్యభర్తలు గొడవ పడుతున్నారు. గ్రామంలోని పెద్దలు పలు మార్లు సర్దుబాటు చేశారు. ఈ గొడవల నేప థ్యంలో భర్త బుధవారం మధ్యాహ్నం భార్యను కత్తితో అతికిరాతకంగా మెడపై నరి కాడు.దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పట్టపగలే ఈ దారుణం జరగటంతో గ్రామస్థులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. సంఘటన స్థలానికి డీఎస్పీ సురేష్‌కుమార్ రెడ్డి, సీఐ మధుబాబు చేరుకుని వివరాలు సేకరిం చారు. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కారు బీభత్సం

మహిళ మృతి.. నలుగురికి గాయాలు ▸ఐదు బైక్‌లు నుజ్జు నుజ్జు

నరసాపురం ఆగస్టు 7: పట్టణంలో బుధవారం ఒక కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు క్రాస్ చేసి బైక్‌ను ఢీకొట్టింది. అంతటితో ఆగలేదు.. మొగల్తూరు రోడ్‌లోని అంజనేస్వామి గుడి వద్ద నాలుగు బైక్‌ల మీద నుంచి దూసుకుపోయింది. ఈ సంఘటనలో మండలంలోని మంగళ గుంటపాలెంకు చెందిన మేరీబాయి (50) మృతి చెందగా బైక్ నడుపు తున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఇతడిని ఆస్పత్రికి తరలిం చారు. నాలుగు బైక్‌లు నుజ్జు నుజ్జు అయ్యాయి. పెద్దిరెడ్డి ఏసు, అరుణ, సాయి మణికంట, ఆలివర్‌లకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మొగ ల్తూరు రోడ్‌లో భయానక వాతా వరణాన్ని సృష్టిం చింది. మండలానికి చెందిన మేరీబాయి ఆమె మేనల్లుడు మార్కెట్ నుంచి మంగళగుంట పాలెం వెళ్తున్నారు.. ఆ సమయంలో మొగల్తూరు నుంచి వేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. సంఘటన స్థలంలోనే మేరీబాయి మృతి చెందింది. బైక్ నడుపుతున్న యువకుడికి తీవ్ర గాయా లయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ యాదగిరి చెప్పారు. అతివేగం వల్ల కంట్రోల్ చేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరి గిందని చెబు తున్నారు. చనిపోయిన మహిళకు, గాయపడిన యువ కుడికి, ధ్వంసమైన వాహనదారులకు న్యాయం చేయాలంటూ సంఘటన స్థలం వద్ద ఆందో ళనకు దిగారు. ఎమ్మెల్యే నాయకర్ సంఘటన స్థలానికి చేరుకుని వారితో మాట్లాడారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

బైక్ చోరీ

ముదినేపల్లి, ఆగస్టు 7 : ముదినేపల్లి మండలం సింగరాయపాలెం సెంటర్‌లో మోటార్ బైక్ చోరీ జరిగింది. మంగళవారం ఉదయం చేవూరుకు చెందిన బండి వెంకటేష అనే యువకుడు తన బైక్‌ను సెంటర్‌లో పెట్టి పనులు చూసుకుని తిరిగి వచ్చే సరికి బైక్ కనిపించలేదు. పలు చోట్ల వెదికినా ఫలితం లేకపోవటంతో బుధవారం ముదినేపల్లి పోలీసులకు వెంకటేష ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ఏఎస్ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.


గండిపడే స్థితిలో చిన్నంపేట తమ్మిలేరు కాజ్‌వే


చిల్లబోయినపల్లి ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

పొంచి ఉన్న గండి ముప్పు

ప్రమాదకరంగా చిన్నంపేట తమ్మిలేరు కాజ్‌వే
భారీ వర్షాలతో జనం పాట్లు
రహదారులపై నిలిచిన నీరు..

చాట్రాయి, ఆగస్టు 7: మండలంలోని చిన్నంపేట, చింతలపూడి మండలం శివపురం గ్రామాల మధ్య తమ్మిలేరుపై ఉన్న కాజ్‌వే భారీ వర్షాలకు ప్రమాదక రంగా మారింది. చిన్నంపేట వైపు కాజ్‌వేకి ఉన్న అప్రోచ్ రోడ్డు భారీ వర్షానికి మట్టి కట్ట కరిగిపోతున్నది. పూర్తిగా కరిగితే ఏక్షణానైనా గండి పడే ప్రమాదం ఉందని రెండు మండలాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శివపురం గ్రామా నికి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు చిన్నంపేట పాఠశాలలో చదువు తున్నారు. గండిపడితే విద్యార్థులు పాఠశాలలకు రాలేని పరిస్థితి ఉంటుంది. అంతేకాక చాట్రాయి మండల రైతులకు తమ్మిలేరుకు అవతల, అక్కడి రైతులకు ఇక్కడ వ్యవసాయ భూములు ఉన్నాయి. ఈ కారణంతో నిత్యం రైతులు, కూలీలు పశువులు తమ్మిలేరును దాటుతుంటారు. ఈ కాజ్‌వేపై నుంచి సత్తు పల్లి నుండి విజయవాడకు బస్సు నడుస్తుండగా వర్షాల కారణంగా నెల రోజులుగా నిలిపివేశారు. గండిపడితే రెండు మండలాల ప్రజలు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందుల ఎదురయ్యే పరిస్థితి ఉన్నందున ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న తమ్మిలేరు

భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కోటపాడు, చీపురుగూడెం, పోలవరం వద్ద వంతెనలు లేకపోవటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆసుపత్రులు, ఇతర పనులకు చింతలపూడి ఇతర పట్టణాలకు వెళ్ళే వారు ఇబ్బందులు పడ్డారు. ఏరు అవతల ఉన్న పొలాల్లోకి వెళ్ళటానికి, పశువులను మేతకు తోలుకువెళ్ళటానికి రైతులు, పశుపోషకులు అవస్థలు పడ్డారు.

వర్షాలకు స్తంభించిన జనజీవనం..

మండలంలో బుధవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు కురి సిన ఎడతెరిపి లేని జోరువానకు జనజీవనం స్తంభించింది. వీధులు జలమ యమయ్యాయి. కూలి పనులకు వెళ్ళలేక పనివారు, నిత్యావసర సరుకులు తెచ్చుకోవటానికి ప్రజలు అవస్థలు పడ్డారు.

ముసునూరు: మండల వ్యాప్తంగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభిం చింది. గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో అంతర్గత, ప్రధాన రహదారుల పైనే వర్షపునీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జ్వరాల సీజన్ కావడం, రహదారిపై నీరు నిలిచి అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షం వరి, పామాయిల్, అరటి తదితర ఉద్యాన పంటలకు ఉపయుక్తంగా ఉంటుం దని, చెరువుల్లో నీరు చేరుతుందని రైతులు అంటున్నారు.

కైకలూరు: కైకలూరులో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వెలంపేటలో రహదారులు నీట మునగడంతో బుధవారం ఉదయం ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. అలాగే జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్టాండు వద్ద, టౌన్ హాలు వద్ద గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదమయంగా మారాయి. అలాగే అటపాక నుంచి అగ్రహారం వెళ్లే రహదారి బురదమయమై ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


చేనేత కార్మికులతో కేక్ కట్ చేయిస్తున్న టీడీపీ నాయకులు

అందరూ చేనేత వస్త్రాలు ధరించాలి

కైకలూరు, ఆగస్టు 7: అందరూ చేనేత వస్త్రాలను ధరిస్తూ నేత కార్మికులను ప్రోత్సహించాలని మాజీ వైస్ ఎంపీపీ ఎంఎ రహీం అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వింజరం గ్రామంలో కేక్ కట్ చేసి నేత కార్మికులను సన్మానించారు. టీడీపీ నాయకులు పి రాధాకృష్ణ, వీరాబత్తిన సుధా, పళ్ళెం సత్యనారాయణ, పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు. కైకలూరు వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుజాత అధ్యక్షతన చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేత కార్మికులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న ఈ దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులంతా వారానికి ఒక్కరోజైన చేనేత దుస్తులను ధరించి వారికి ఉపాధి కల్పించి ఆత్మహత్యల నిరోధానికి కృషి చేయాలన్నారు. సంప్రదాయ చేనేత వస్త్రాల వినియోగాన్ని మరిచిపోకూడదన్నారు. అధ్యాపకులు ఉదయ ప్రకాష్, నున్న శ్రీనివాసరావు, డాక్టర్ హరిప్రసాద్, వై జ్ఞానప్రసూనాంబ, రేణుకాదేవి, రవికుమార్, విజయకుమార్, పీడీ శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాలతో చెరువులు నింపాలి

చాట్రాయి, ఆగస్టు 7: మండలంలో జనార్దనవరం, ఆరుగొలనుపేట, తుమ్మ గూడెం, సోమవరం, కొత్తగూడెం గ్రామాల్లోని చెరువుల్లో నీరు లేనందున వేంపాడు మేజర్ కాలువకు సాగర్ జలాలు విడుదల చేసి చెరువులు నింపాలని వైస్ ఎంపీపీ పుచ్చకాయల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పామర్తి నాగేశ్వరరావు, మాదల నరసింహారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు విలేకరు లతో మాట్లాడుతూ సదరు గ్రామాలో చెరువుల్లో నీరు చేరుకోకపోవటంతో పంటలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. సాగర్ నుంచి పెద్ద ఎత్తున వరద జలాలు సముద్రంలోకి వృథాగా వదులుతున్నందున, ఆ నీటిలో కొంత భాగం కాలువలకు విడుదల చేస్తే రైతులకు మేలు జరుగు తుందని అన్నారు.

అంతర్‌పంటల సాగుపై అవగాహన

నూజివీడు, ఆగస్టు 7: పామాయిల్లో అంతర్ పంటల ద్వారా మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఎస్.రామ్మోహన్ అన్నారు. దేవరగుంట గ్రామంలో పామాయిల్ తోటల్లో అంతర్‌పంటల సాగుపై బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర పంట లుగా కోకో, అరటి, వక్క పంటలను సాగుచేయవచ్చని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ జిల్లా అధికారి పి.రవికుమార్ సూక్ష్మ నీటిపారుదల పరికరాల మంజూ రులో ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు వివరించారు. నూజివీడు ఉద్యానవన అధికారి ఆర్.హేమ, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఇట్లుంటది మన రోడ్లతో..

రోడ్డు మధ్యన గోతిలో మినీ లారీ బోల్తా



ముదినేపల్లి, ఆగస్టు 7 : ముదినే పల్లి - గుడ్లవల్లేరు ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిలో గురజ గ్రామం నడి బొడ్డున ఉన్న పెద్ద గోతిలో బుధవారం మినీ లారీ బోల్తా పడింది. గుడ్లవల్లేరు మండలం విన్నకోట నుంచి వరి నారు లోడుతో పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి వెళ్తున్న ఆ మినీ లారీ వర్షపు నీరు ఉన్న ఆ గోతిలో దిగబడి బోల్తా పడింది. ఈ సంఘటనలో మినీ లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. లారీ నిదానంగా గోతిలో దిగగానే ఒక పక్కకు ఒరిగిపోతుండటంతో భయంతో డ్రైవర్ పక్కన కూర్చున్న నారు కొనుగోలు చేసిన రైతు వెంటనే బయటికి దూకేశాడు. లారీలోని నారు కింద పడిపోయింది. దీంతో చాలా సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామం వద్ద అదే ప్రదేశంలో వరుసగా మూడు పెద్ద గోతులు ఉండటంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది.



ఎస్‌ఎంసీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ముదినేపల్లి, ఆగస్టు 7 : గురువారం జరుగనున్న పాఠశాలల నిర్వహణ కమిటీల ఎన్నికలకు సంబంధించి ముదినే పల్లి మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని 48 ప్రాథమిక పాఠశాలలు, 11 యూపీ, 8 జడ్పీ హైస్కూళ్ల కమిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. మండలంలో సుమారు 3676 మంది విద్యార్థుల తల్లిదండ్రులు నూతన కమిటీలను ఎన్నుకుంటారు. ఆయా పాఠశాలల హెచ్ఎంల పర్యవేక్షణలో ఎన్నికలు జరుగుతాయని ఎంఈవో కె.నరేష్ కుమార్ తెలిపారు. పోటీ లేకపోతే ఏకగ్రీవంగా అవుతాయి. పోటీ ఉంటే చేతులెత్తే పద్ధతిలో కమిటీ సభ్యులను ఎన్నుకుంటారు. తల్లిదండ్రులు కోరితే రహస్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తామని ఎంఈవో తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు కూడా ఇదే విధానంలో జరుగుతాయి.

ఆ పాఠశాలలకు తల్లిదండ్రులంతా సభ్యులే..

పది హేను మంది లోపు విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించనవసరం లేదని సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు 15 మంది సభ్యులతో ఏర్పడాల్సి ఉండగా, ఆ సంఖ్యకు లోపు విద్యార్థులున్న పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించే అవసరం లేకుండాపోయింది. ఇటువంటి పాఠశాలల్లో తల్లిదండ్రులంతా సభ్యులుగా ఉంటారు. కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికలు మాత్రం నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ముదినేపల్లి మండలంలో 13 పాఠశాలల్లో పది మంది లోపే విద్యార్థులు ఉన్నారు.

13న మోసపోయిన రైతుల ఆందోళన


విలేకర్లతో మాట్లాడుతున్న రైతు బృందం

నూజివీడు, ఆగస్టు 7: నూజి వీడు నియోజక వర్గంలోని పలువురు రైతు లకు ధాన్యం డబ్బులు ఎగవేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13న నూజివీడు సబ్‌క లెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి జమలయ్య తెలిపారు. బుధవారం ఈ సంఘం ప్రతినిధి బృందం నియోజక వర్గంలోని అన్నవరం, సోమవరం, దిగవల్లి, సూరేపల్లి తదితర గ్రామాల్లో పర్య టించి మోసపోయిన రైతులను పరామర్శించారు. పర్యటన అనంతరం ఈ బృందం నూజివీడులో విలేకరులతో మాట్లాడుతూ అన్నవరం గ్రామానికి చెంది న అన్నదమ్ములైన ధాన్యం వ్యాపారస్తులు, నియోజకవర్గంలో రైతుల నుంచి కోట్లాది రూపాయల విలువైన ధాన్యా న్ని కొనుగోలు చేశారని, నెలల తరబడి ధాన్యం సొమ్ము కోసం వ్యాపారుల ఇంటి చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందన్నారు. ఇటీవల రాత్రికి రాత్రి కుటుంబసభ్యులతో సహా ఈ వ్యాపా రులు అజ్ఞాత ంలోకి వెళ్ళిపోయారని తెలిపారు. 65 మంది బాధిత రైతులు మే 25న నూజివీడు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని అయినా పోలీసులు పరారీలో ఉన్న ఈ అన్నదమ్ములను పట్టుకోలేదని ఆరోపిం చారు. సూరేపల్లికి చెందిన ముల్లంగి వీరయ్య అనే కౌలురైతు సకాలంలో సొమ్ము అందక తన కుమార్తె పెళ్లి ఆగి పోవడంతో గుండెపోటుకు గురై చనిపోయాడ న్నారు. సమస్య పరిష్కరిం చాలని ధర్నా తలపెట్టినట్టు తెలిపారు. నియోజకవ ర్గంలో పర్యటించిన ఈ ప్రతినిధి బృందంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, రైతు సంఘం నాయకుడు పుల్లారావు, గంగుల గిరీష్ బాబు, కొలుసు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షుడిగా వడ్లాని



ముదినేపల్లి, ఆగస్టు 7 : నేషనల్ సోషల్ జస్టిస్ అండ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏలూరు జిల్లా శాఖ అధ్యక్షుడిగా ముదినేపల్లి మండలం చేవూరు పాలెంకు చెందిన వడ్లాని అంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు జిల్లాలో తనవంతు కృషి చేస్తానని అంజనేయులు తెలిపారు.


కైకలూరులో గర్భవతులను సన్మానిస్తున్న అంగన్వాడీ సిబ్బంది

తల్లిపాలు బిడ్డకు వరం

తల్లిపాల వారోత్సవాల్లో వక్తలు

కైకలూరు, ఆగస్టు 7: అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టిస్తే వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ అధికారిణి వి. దీప్తి అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా కైకలూరు వెలం పేటలో బాలింతలు, గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భవ తులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని పిల్లలకు పాలు ఇవ్వడం వలన తల్లులకు క్యాన్సర్, ఊబకాయం వంటివి రాకుండా ఉంటాయని వివరించారు. సీతనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి అన్నపూర్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం లావణ్య, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ముసునూరు: ఆరునెలల పాటు పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి అన్నారు. బుధవారం ఐసీడీఎస్ అధికారులు చింతలవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వ హించారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు సుగసాని వేణు సహకారంతో 20 మంది గర్భవతులకు సీడీపీవో ఎస్వై నురానీ, ఏసీడీపీవో డి.నాగేశ్వరి, ఐసీడీఎస్ సూప ర్‌వైజర్ కె.ధనలక్ష్మి తదితరులు సీమంతాలు చేశారు. సీడీపీవో మాట్లాడుతూ పోతపాలు పట్టడం వల్ల శిశువులకు డయేరియా వచ్చే ప్రమాదం ఉందని, తల్లులు దీనిని గమనించి తల్లిపాలను మాత్రమే ఇవ్వాలన్నారు.

నూజివీడు: బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర సింగ్ అన్నారు. ఏరియా ఆసుపత్రిలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను పుర స్కరించుకుని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ హీలీనా, మహిళా సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ కె.ధనలక్ష్మి, హెచ్‌వీలు కుమారి, మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగిరిపల్లిలో సర్పంచ్ లక్ష్మి విక్టర్ తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాగమయి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదినేపల్లి: తల్లిపాలు బిడ్డకు వరం లాంటిదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న అన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం కొరగుంటపాలెం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ మహిళలతో సమావేశం నిర్వహిం చి బిడ్డకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామ సచివాల య మహిళా పోలీసు నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి తహసీల్దార్‌గా ప్రసాద్

ఆగిరిపల్లి, ఆగస్టు 7: ఆగిరిపల్లి మండల తహసీల్దార్‌గా పీఎస్‌వీ ప్రసాద్ నియమితులయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా వేరే మండలానికి వెళ్ళి అక్కడ నుంచి ఆగిరిపల్లి మండలానికి తహసీల్దార్‌గా వచ్చారు.

కలిదిండి తహసీల్దార్‌గా రామకృష్ణ

కలిదిండి, ఆగస్టు 7 : కలిదిండి మండల తహసీల్దార్‌గా వీఎస్ రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సబ్ కలెక్టర్ ఏవోగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ బదిలీపై కలిదిండి వచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ఇబ్రహీం, ఆర్ఐ విజయ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శేఖర్, జూనియర్ అసిస్టెంట్ వంశీ, వీఆర్వోలు, సర్వేయర్లు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ముదినేపల్లి తహసీల్దార్ సుబాని బాధ్యతల స్వీకారం

ముదినేపల్లి, ఆగస్టు 7 : ముదినేపల్లి మండల తహసీల్దార్‌గా జేఎస్ సుబాని బుధవారం బాధ్యతలు చేపట్టారు. మండవల్లి మండలం నుంచి ఆయన బదిలీపై వచ్చారు. ఆయనను డిప్యూటీ తహసీల్దార్ పవన్ కుమార్, డీటీ మరియన్న, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, మండల సర్వేయర్ రాజశేఖర్ రెడ్డి, వీఆర్వోలు, వీఆర్ఏలు సత్కరించారు. రెవెన్యూ విధుల నిర్వహణలో సిబ్బంది తనకు సహకరించాలని తహసీల్దార్ కోరారు.

కలిదిండి ఇన్‌చార్జ్ ఎంఈవో-2గా నరేష్ కుమార్

కలిదిండి, ఆగస్టు 7 : కలిదిండి ఇన్‌చార్జ్ ఎంఈవో-2గా కె.నరేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముదినేపల్లి ఎంఈవో-2గా పని చేస్తున్న ఆయన ఇన్‌చార్జ్ ఎంఈవో-2గా కలిదిండి వచ్చారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పదోన్నతిపై చేవూరు కార్యదర్శి బదిలీ

ముదినేపల్లి, ఆగస్టు 7 : ముదినేపల్లి మండలం చేవూరు పంచాయతీ గ్రేడ్-2 కార్యదర్శి నాగలక్ష్మికి గ్రేడ్-3 కార్యదర్శిగా ప్రమోషన్ లభించింది. ఆమెను ప్రమోషన్‌పై పమిడిముక్కల మండలం కృష్ణాపురం పంచాయతీ కార్యదర్శిగా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నాగలక్ష్మిని ఎంపీడీవో గంగాధర్ రావు, ఈవోపీఆర్డీ లక్ష్మీనారాయణ, సర్పంచ్ వల్లభనేని లక్ష్మి అభినందించారు.

ఆలయ పునః ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

చాట్రాయి, ఆగస్టు 7: ఆరుగొలనుపేటలోని శ్రీలక్ష్మమ్మ, అంకమ్మ అమ్మవార్ల ఆలయ పునఃప్రతిష్ఠోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8.30 నుంచి గణపతి పూజ, పుణ్యాహం, దీక్షాధారణ, అంకురార్పణ, అగ్నిదీప ప్రతి ష్ఠాపన, పంచగవ్య క్షీరాధివాసం జరిగాయి. సాయంత్రం 7 గంటలకు అగ్ని జ్ఞానం, హోమాలు నిర్వహించారు. భక్తులు భారీగా హాజరయ్యారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో తీర్థ, ప్రసాద వితరణ జరిగింది.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి వెండి బహూకరణ



ముదినేపల్లి, ఆగస్టు 7 : సింగరాయ పాలెం - చేవూరు పాలెం సెంటర్‌లోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అంతరాలయ ముఖ ద్వారానికి వెండి తాపడం నిమిత్తం మండవల్లికి చెందిన కాసుకుర్తి శ్రీకాంత్ శ్రేయ వెండిని బహూకరించారు. బుధవారం ఆమె తరఫున తల్లిదండ్రులు 250 గ్రాముల వెండిని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఎస్.సంధ్యకు అందజేశారు.

చిత్తపూరు హైస్కూల్ హెచ్ఎం దామోధరరెడ్డి మృతి

చాట్రాయి, ఆగస్టు 7: మండలంలోని చిత్తపూరు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం చిలుకూరి దామోధరరెడ్డి (59) బుధవారం ఉదయం విస్సన్నపేటలోని తన గృహంలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వివిధ మండలాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు దామోధరరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

టెక్స్‌టైల్ ప్రింటింగ్ శిక్షణ యూనిట్ ప్రారంభం

ఆగిరిపల్లి, ఆగస్టు 7: తోటపల్లిలో హీల్‌సంస్థ ఆధ్వర్యంలో టెక్స్‌టైల్ ప్రింటిం గ్‌లో శిక్షణ యూనిట్‌ను బుధవారం ప్రారంభించారు. యూనిట్‌ను ప్రారంభించిన విజ్ఞాన్ యూనివర్సిటీ మాజీ వీసీ, యూజీసీ మాజీ మెంబర్ సెక్రటరీ ప్రొఫె సర్ రామమూర్తి నాయుడు మాట్లాడుతూ చేతివృత్తులు, నైపుణ్య శిక్షణతో యువత ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్యప్రసాద్, తాతినేని లక్ష్మి, సీఈవో కూరపాటి అజయ్‌కు మార్ తదితరులు పాల్గొన్నారు.

26 వరకు ఐటీఐ అడ్మిషన్లు

నూజివీడు, ఆగస్టు 7: నూజివీడు ప్రభుత్వ ఐటీఐలో 2024-25 విద్యా సంవ త్సరానికి గాను అడ్మిషన్లు పొందటానికి ఈ నెల 26 వరకు గడువు ఉందని, నూజివీడు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రధాన అధికారి డి.భూషణం తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను 26వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా పొందవ చ్చన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తు కాపీని ప్రింట్ తీసుకుని తమ ఒరిజినల్స్ సర్టిఫికెట్స్‌తో నూజివీడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు ఈ నెల 27వ తేదీలోగా హాజరు కావాలని తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి అయిన వి ద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈనెల 29వ తేదీన నూజివీడు ప్రభుత్వ ఐటీఐలో ఉదయం 9 గంటలకు జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు.

రూ. లక్షతో సిమెంట్ బెంచీల వితరణ



చాట్రాయి, ఆగస్టు 7: బొట్టు విజయ చౌ దరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ వరలక్ష్మి రూ. లక్ష ఖర్చుతో మండలంలోని చీపురు గూడెం గ్రామంలో అన్ని వీధుల్లో ప్రజలు కూర్చోటానికి సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ప్రజలు వీటిని సక్రమంగా విని యోగించుకోవాలని వరలక్ష్మి కోరారు.

మాదిగ వర్గీయుల సంబరాలు

ఆగిరిపల్లి, ఆగస్టు 7: సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కంబాల ప్రదీప్, బొబ్బర్ల సురేష్ నాయకత్వంలో మాదిగ వర్గీయులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బట్టుమర్తి జయరాజ్, ఐడి రవికుమార్, చవటపల్లి విక్టర్, ఎ స్ఎస్ చంటి, బట్టుమర్తి రవీంద్ర, అంజయ్య, తాళ్ళూరు చంటి, కొవ్వలి బాబు రావు, గురువిందపల్లి చిట్టిబాబు, కాంచనరావు తదితరులు పాల్గొన్నారు.

పంగిడేశ్వరరావు కుటుంబానికి మంత్రి పరామర్శ



ఆగిరిపల్లి, ఆగస్టు 7: గుండెపోటుతో మరణిం చిన చొప్పరమెట్ల సర్పంచ్ భర్త కూరాకుల సాంబశివ పంగిడేశ్వర రావు కుటుంబాన్ని మంత్రి కొలుసు పార్థసా రథి పరామర్శించారు. అలాగే మంగళవారం చనిపోయిన టీడీపీ కార్యకర్త నక్కనబోయిన వెంకటేశ్వర రావు కుటుంబాన్ని కూడా మంత్రి పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



సచివాలయంలో ప్రజాప్రతినిధుల చిత్రపటాలు

ముసునూరు, ఆగస్టు 7: మండలంలోని కొర్లకుంట గ్రామ సచివాలయంలో ప్రజాప్రతినిధుల చిత్రపటాలను టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఆవుల బాబురావు, నాయకులు పొట్లూరి మహేంద్రవర్మ, పొట్లూరి లక్ష్మీప్రసన్న బుధవారం ఆవిష్క రించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌క ల్యాణ్‌ల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. కూటమి నాయకులు నక్కనబోయిన సూరయ్య, యాదాల శివనాగేంద్ర, రావ్రోలు శ్రీనివాసరావు, మరీదు చిన్నవెంకట శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి రాకేష్, వీఆర్వో పద్మ, సర్వేయర్ శంకర్ తదిత రులు పాల్గొన్నారు.